సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం 1-1-2018



మార్చినాటికి పార్కుల అభివృద్ధి

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పీ నారాయణ



పార్కుల బ్లూ ప్రింట్ చూస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు సిటీ:

కార్పొరేషన్ పరిధిలో వినియోగంలో ఉన్న 18 పార్కుల్లో మార్చిలోగా అన్ని వసతులను కల్పించి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని స్వతంత్రపార్కు, రంగనాయకులపేట పినాకినీ పార్కు, పప్పుల వీధి నేతాజీ పార్కు, ఏసీనగర్ మాగుంట సుబ్బరామిరెడ్డి పార్కులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 120 పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వాకింగ్ ట్రాక్,, ఓపెన్ జిమ్‌లను అందుబాటులోకి తెస్తామన్నారు. మేయర్ అజీజ్, కమిషనర్ అలీంబాషా, టీడీపీ నాయకులు చాట్ల నరసింహారావు, కార్పొరేటర్లు ఉన్నారు.

జన్మభూమిలో పింఛన్ల మంజూరు



కేక్‌ను కట్ చేస్తున్న తాళ్లపాక అనూరాధ

నెల్లూరు (టౌన్): నగరంలో సామాజిక పింఛన్లకు 5888 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈనెల 2నుంచి జరిగే జన్మభూమిలో పింఛన్లు మంజూరు చేయనున్నట్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాళ్ల పాక అనూరాధ తెలిపారు. నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. నగరంలోని జనార్దన్ రెడ్డి కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లను ఫిబ్రవరి 2న సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు. సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలని సంక్రాంతి కానుక అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, మల్లి నిర్మల, కార్పొరేటర్లు పొత్తూరు శైలజ, అంచూరు జానకి, బొల్లినేని శ్రీవిద్య, మేకల రజని, నాయకులు డీవీ లక్ష్మి, పద్మ జాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడికి చేయూత



నెల్లూరు(బృందావనం): దర్గామిట్ట జెడ్పీహైస్కూల్ 1989–90 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు తాము స్థాపించిన మైత్రి ఫౌండేషన్ ద్వారా తమ స్నేహితుడు రహంతుల్లా ఉపాధికి చేయూతనందించారు. పండ్ల దుకాణం ఏర్పాటుకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మిత్రుడు కర్నూలు చిట్టి ఆర్థిక సాయం అందించినట్లు వారు తెలిపారు. కళాంజలి శ్రీనివాస్, ఎం రమేష్, ఎస్డీ ఖలీల్, మూర్తి, రాణి, నాగేంద్రప్రసాద్, సురేష్, వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9030030125, 126. [T-2601]

TRAINING

■ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం ద్వారా ఉచితంగా Java, Computer లో Hardware & Basic Net working,Beautician,Inventory Clerk,Banking Course శిక్షణ ఇవ్వబడును. సంప్ర: 0861-2321514, 76749 66102, 70368 00770. [N-0900618]



■బుచ్చిరెడ్డిపాళెం హైస్కూల్ రోడ్డునకు వెంటనే ఇల్లు నిర్మించుకొనుటకు DTCP వెంచర్ నందు ప్లాట్స్ కలవు. ప్లాట్ : 3,75,000/– బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 94923 57386. [NA-8535]

PLOT FOR SALE

■నెల్లూరుమూలాపేటఅలంకార్‌సెంటర్ అతిదగ్గరలో ఇల్లు నిర్మించుటకు సిద్దంగా ఉన్న షుమారు 20 అం॥గలఖాళీస్థలముఅమ్మబడును.ఆసక్తికలవారు వెంటనే సంప్ర: 98851 17442, 98851 17442. [NA-8439]

■ఇందుకూరుపేట మెయిన్‌రోడ్డులోని విజయలక్ష్మి సినిమాహాలు ప్రక్కన 40 అంకణముల పడమర ఫేస్ స్థలం అమ్మబడును. ఫోన్: 96422 86826, 70958 44348. [NA-1322]

■క్రిస్‌మస్, న్యూఇయర్ ఆఫర్, నగరవనం, స్పోర్ట్స్ విలేజ్,ఇండస్ట్రీయల్‌పార్క్‌దగ్గర్లో161/2అం॥ప్లాట్ 1లక్ష69వేలు, స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 1/4 Kg వెండి ఫ్రీ, కొద్దిరోజులు మాత్రమే. సెల్: 94915 02699 [NA-8518]

LAND FOR SALE

■నెల్లూరు – రాపూరు మెయిన్ రోడ్‌లో ఏపినాపి గ్రామంవద్ద 10 ఎకరముల పొలం అమ్మకం. నేషనల్ హైవే కోట చీలురోడ్‌లో సాయి హైవే సిటీలో 5 ప్లాట్లు (నెం. 388 – 392) 125 అం॥ స్థలం అమ్మకం. వివరాలకు సంప్రదించండి: 89194 94802, 91779 23489. [NA-607]

HOUSE FOR SALE

■నెల్లూరు జిల్లా, పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ వీధి నందు గల 351/2 అం॥ స్థలము అందులో గల ఇల్లు 91/2 అం॥ గ్రౌండ్ ఫ్లోర్, 101/2 అం॥ 1వ ఫ్లోర్ అమ్మబడును. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్, రోడ్డు సౌత్ ఫేసింగ్. సంప్ర: 9440569852, 93980 45320 (నో బ్రోకర్స్). [NA-8541]

FLAT FOR SALE

■MSC Buildersవారిసిరిగార్డెన్స్ పెద్దచెరుకూరు నందు, మినీఅపార్ట్‌మెంటు, G+2 నందు 6 Flats అమ్మకమునకు,కారుపార్కింగ్,లిఫ్ట్అన్నిసౌకర్యాలతో కలవు. మద్రిశీనయ్య, సెల్: 97019 04999. [NA-8542]

■ఆత్మకూరు బస్టాండ్‌కి దగ్గరగా సుమ రెసిడెన్సీ నందు 2వ ఫ్లోర్ 1560 చ॥అ॥ గల ఫ్లాట్ నెం.203 ఫుల్ ఉడ్ వర్క్‌తో అమ్మబడును / అద్దెకు ఇవ్వబడును. 9440134615. [NA-8482]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]



ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర, సిరిమల్టీప్లెక్స్ ప్రక్కన, నెల్లూరు. ✆ 99599 23006. [B-0201]

■ కేరళ మహిశాశురవర్ధిని క్షుద్ర మాంత్రిక జ్యోతిష్యం. ఉచిత భవిష్యం, ఖచ్చిత పరిష్కారం, స్త్రీ/పు ఏ రకమైన కఠిన సమస్యయైనా 2 గంటల్లో పరిష్కారం చూపబడును. పండిత్ వామన్‌భట్ సంప్ర ॥ 72888 01008. [V-688769]



BUSINESS OFFER

■Serious Business Opportunity in the nutritional food & personal care industry, great possibility. For more information : 86868 60772. [N-608227]

CAR LOANS


■Used/New Cars. Low Documentation, Low Rate of Interest, Quick Processing. No Guarantor Require. Maximum Funding. Cont: 9618973489 [N-608216]

KARATE

■కరాటే క్లాసులు ప్రారంభం : Body Fitness మరియు Self defence and Confidence కొరకు సంప్రదించండి : 86086 00825, 80159 55569. [NA-1320]

GOLD FINANCE

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]





బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/– వివరాలకు సంప్రదించండి సెల్ : 9398394289. [T-6569]

HEALTH CARE

■తీవ్రమానసిక,శారీరక సమస్యల నివారణ కోసం రిలాక్సేషన్ థెరపి ఉచితంగా పొందండి. ఆసుపత్రిలోని మీ ఆప్తులకు సహాయం కోసం Team Humanityసహకారంఉచితంగాపొందండి.7075920579 [N-861290]

TOURS & TRAVELS

■షిరిడి, కాశీ యాత్ర 26.4.18, 2+2, 8 రో॥ 18 క్షే 8900/– ఎ/సి, 11900/– భీమాశంకర్, కొల్హాపూర్ 7.2.18 కాశీయాత్ర (రైలు) 9 రో॥ 10900/– శ్రీ సరస్వతి ట్రావెల్స్: 99494 17238. [N-861457]

■ ఛార్‌దామ్ యాత్ర : 1) 5-5-18, 2) 18-5-18 కేధార్‌నాథ్, బద్రీనాథ్, ఢిల్లీ టూరు -16 రో॥ 1కి: 18,995/–, అమర్‌నాథ్ యాత్ర: 3-7-18, 17రో॥ 1కి: 20,495/– 98111 96863/64. [NA-8555]



■Hemford Vidyalaya Requires Teachers for LKG, UKG and Class 1 and PRO's Contact: 81259 77451, 88855 04963. [NA-1321]



■Wanted Qualified Teachers to Teach VI - X th Classes Sub: Telugu, Hindi Salary : Rs.10,000 - 12,000/- to Teach I - V th Classes. Sub: Telugu, Hindi, Salary: Rs.6000 - 8000 /- Free Accoumidation & Food. Contact: 94401 00729, 94419 38149. [NA-610]

■An I.S.O Certified Company Requires Project Managers, Zonal Co-Ordinators, Dist Co-Ordinators & Service Engineers. Q: B.Tech / Any Degree. With Minimum Exp: 2,3Yrs in Any Project ✆ 91000 31033. corporate@cal-on.com [O-617570]

■Wanted Lady Secretary With Computer Skills (I.T.Back Ground) With Good Knowledge Of English, Qul: M.C.A. / B.Tech / B.C.A / M.Sc (Com) Cont: Dr.ANDAL BHASKAR, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914. [NA-606]

■ఇంటిలోనే ఉంటూ మంచంలో ఉన్న పెద్ద ఆవిడిని చూచుకొనుటకు పనిమనిషి కాలెను. సంప్ర: 79958 56674. [N-0900619]

■ఫెయిత్ డా॥ రమణి B.P.T, MIAP 10th వరకు చదివినఅమ్మాయిలు,అబ్బాయిలు,ఆయ ఫిజియో అసిస్టెంట్స్‌గాకావలెను.మధురస్వీట్స్ఎదురువీధి, బృందావనం, నెల్లూరు–1, సెల్: 92464 65433. [N-608221]

■నెల్లూరు నిప్పో సెంటర్ A.P. Online & Internet నందు జాబ్ చేయుటకు Staff కావలెను. Only for Gents Sal: Up to 6,000 Contact: 99638 25962. [N-608226]

■ప్రముఖ ఆఫీస్ నందు పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్‌గా పని చేయుటకు డిగ్రీ చదివిన వారు కావలెను. జీ: 10,000 & 15,000/– వివరాలకు సంప్ర: 70952 50792, 83091 64083. [N-608225]

■శ్రీసిటీ, సోలార్ మరియు సొసైటీల నందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగము కల్పించబడును. వివరాలకు సంప్రదించండి: 62813 94094, 76759 49724. [NA-7180]

■నెల్లూరులోని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కలవు. 7th to PG Pass / Fail, ITI, Hotel Management etc., Driving Licence ఉండాలి. ఫోన్: 9160949059. [N-608228]

■సాయికీర్తన ఎంటర్‌ప్రైజెస్, టెక్కేమిట్ట. వాటర్ ఫిల్టర్స్ (మినరల్‌వాటర్ మిషన్స్) రిపేర్ చేయుటకు బాయ్స్ (టెక్నీషియన్స్) & ఆఫీస్ నందు పనిచేయుటకు ఒక లేడి కావలెను. 944027 9929 [N-0900968]

■HDFC బ్యాంక్ పర్సనల్ లోన్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలీకాలర్స్ ఆథరైజ్డ్ DSA మంచి కమీషన్, మంచి జీతం. సెల్: 88858 02000. [N-861495]

■ పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు. కావలెను. ఫ్రీరూమ్, ఫ్రీ భోజనం. జీతం: 20వేలు. 9502506096. [M-598525]

■ప్రముఖ SPBM Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా పనిచేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్నవారు కావలెను. Age : 18 to 25 సం॥లోపు. Sal: 5,000 to 15,000. నో ఫ్రీజు. రూం ఫ్రీ. సంప్ర॥ 95424 16195 [R-0980623]

■పా/పు జాబ్స్: 9 AM to 2 PM, 3 to 9 PM, 6 to 10 PM, మేనేజర్స్, PRO's, రికవరి, టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్. జీ:10000+అకామిడేషన్. 8106755096. [NA-8553]

■ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రొడక్షన్ / ఇంజినీరింగ్/ ఫైనాన్స్ & అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ లలో పనిచేయుటకు డిప్లొమా(మెకానికల్)/ B.Tech(మెకానికల్)/B.Sc/B.Com). Any Degree విద్యార్హత ఉన్న వ్యక్తులు కావలెను. 91-861 3307013, +91-8613307015, 9100113331. [N-0900570]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు సోమవారం 1-1-2018





12 లో

జయహో భారత్

■ముగిసిన అంతర్జాతీయ సెయిలింగ్ పోటీలు

■ ప్రతిభచాటిన భారత్ సెయిలర్లు

కలగానే వ్యవసాయ కళాశాల 9 లో

సైకత శుభాకాంక్షలు



చిల్లకూరు: సనత్‌కుమార్ రూపొందించిన శుభాకాంక్షలు తెలియజేసే సైకత శిల్పం

నూతనోత్సాహం

■ యువత కేరింతల మధ్య కొత్త ఏడాదికి స్వాగతం

■ శుభాకాంక్షలతో సందడి

12 లో

పాత జ్ఞాపకాలతో గత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆలోచనలతో ఉత్సాహంగా నూతన సంవత్సరానికి జిల్లా వాసులు ఘనంగా స్వాగతం పలికారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా కేకులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల్లూరులో ఆదివారం రాత్రి 12 గంటలు దాటిన తర్వాత బైక్‌లపై కేరింతలు కొడుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువకులు సందడి చేశారు.

డీవైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ



డీవైఎఫ్ఐ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జక్కా వెంకయ్య

నెల్లూరు రూరల్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య క్యాలెండర్–2018ని సీపీఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక అన్నారు. సమాజం గురించి ఆలోచించాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉడతా ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు నందకిరణ్, శ్రీకాంత్, శ్రీహరి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్ల సీజ్

సైదాపురం: అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వీటిపై సైదాపురం పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. వివరాలు.. సైదాపురం మండలంలోని రామసాగరం ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారంటూ వీఆర్వో ప్రతిమా సైదాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రీచ్‌కు వెళ్లి ఇసుకను తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై ఝూన్సీ తెలిపారు.

రైలు పట్టాల పక్కనే మొండెం.. తల ఎక్కడ?

- వ్యక్తి అనుమానాస్పద మృతి



రైలు పట్టాల పక్కనే ఉన్న మొండెం

గూడూరు: గూడూరు–తిరుపతి మార్గంలో గాంధీనగర్ సమీపంలో తల లేని మొండెం రైలు పట్టాల పక్కనే పడి ఉంది. ఈ మేరకు స్థానికులు ఆదివారం గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే ఎస్సై బాలకృష్ణ ఘటనా స్థలానికి చేరకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. కానీ రైలు పట్టాలను ఆనుకుని మొండెం పడి ఉండటం, ఆ ప్రాంతంలో ఎక్కడా తల కన్పించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 55 ఏళ్లలోపు ఉంటుందని, బులుగు రంగు నిక్కరు, గళ్ల లుంగీ, లైట్ పింక్ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ మేరకు స్థానికులు కూడా ఆ పరిసర ప్రాంతాల్లో మృతుడి తల కన్పిస్తుందేమోనని వెతికినా ఫలించలేదు. ఎవరైనా హత్య చేసి, అనుమానం రాకుండా రైలు పట్టాల వద్దకు తీసుకొచ్చి పడేశారా? లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా! ప్రమాదవశాత్తు రైల్లోంచి పడి ఇలా మృతి చెందాడా అన్న పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతికిగల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

విద్యుదాఘాతంతో వ్యక్తి దుర్మరణం!



తోటపల్లిగూడూరు: విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన వెంకన్నపాళెం పట్టపుపాళెం గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానిక పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పట్టపుపాళేనికి చెందిన బుచ్చింగారి బాబు (30) గ్రామంలో తన సోదరుడితో కలిసి రొయ్యల సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో బాబు ఆదివారం తమ రొయ్యల గుంతల వద్ద విద్యుత్ మోటార్‌కు మరమ్మత్తులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. అపస్మారక స్థితికి చేరుకొన్న బాబును బంధువులు 108 వాహనంలో నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం అందుకొన్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం నెల్లూరులోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య శ్యామల, ఇద్దరు చిన్న పిల్లలు న్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి

గిరిజన కాలనీలో విద్యపై అవగాహన

నెల్లూరు(అర్బన్): రూరల్ మండలంలోని కందమూరు గిరిజన కాలనీలో ఆదివారం రాత్రి చదువు ఆవశ్యకతపై జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రమణయ్య మాట్లాడారు. జనవిజ్ఞానవేదిక చేసిన సర్వేలో కందమూరు గిరిజన బాలలు బడికి పోకుండా దూరంగా ఉన్న విషయాన్ని గుర్తించామన్నారు. బడి దూరంగా ఉండటమే దీనికి ప్రధాన కారణమని చెప్పారు. అనంతరం సర్వశిక్షణ అభియాన్ ప్రాజెక్ట్(ఎస్ఎస్ఎ) ఏఎంఓ హమీద్ మాట్లాడారు. తమ డిపార్ట్‌మెంట్ తరపున ఇక్కడి గిరిజన విద్యార్థులకు అవసరమైన సదుపాయాలతో పాటు రవాణా ఖర్చులను భరిస్తామని వెల్లడించారు. వీలైనంత వరకు కాలనీలోనే బ్రిడ్జి పాఠశాలను ఏర్పాటు చేస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. జేవీవీ సాంస్కృతిక విభాగ కన్వీనర్, ఉపాధ్యాయుడు బొమ్మలాట పార్వతీశం చదువు ఆవశ్యకతపై ప్రదర్శించిన నాటిక, పాటలు అలరించాయి. జేవీవీ రూరల్ మండల కార్యదర్శి బద్దెపూడి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, స్థానిక మెయిన్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బడికి వెళ్లని గిరిజన విద్యార్థులతో జేవీవీ నాయకులు



గిరిజన విద్యార్థులతో ఆటలాడిస్తున్న పార్వతీశం

వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేఘనాథ్

నెల్లూరు(సెంట్రల్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన బెజవాడ మేఘనాథ్‌సింగ్‌ను పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేసింది.



మేఘనాథ్‌సింగ్

పీఆర్ ఇన్‌చార్జి ఎస్‌ఈగా మహేశ్వరయ్య

నెల్లూరు(అర్బన్): జిల్లా పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఇంజినీరింగ్ సూపరింటెండెంట్‌గా మహేశ్వరయ్యను ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఎస్ఈగా కొనసాగిన ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ఏర్పడిన ఖాళీలో మహేశ్వరయ్యను నియమించారు. ఈ సందర్భంగా మహేశ్వరయ్య మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్లు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు, తదితర వాటిని సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నామని చెప్పారు.

'సెవెంత్ హెవెన్' ప్రారంభం

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని మాగుంట లేఅవుట్లో సెవెంత్ హెవెన్ బేకరీ అవుట్‌లెట్‌ను కంపెనీ చైర్మన్ అర్జున్ చాగ్ ఆదివారం ప్రారంభించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మెట్రో నగరాలకే పరిమితమైన బేకరీ 50వ బ్రాంచ్‌ను నగరంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కేక్‌ను ఆర్డర్ ఇచ్చిన ఏడు నిమిషాల్లో తయారు చేసి ఇవ్వడం తమ ప్రత్యేకతని వివరించారు.



సోమశిలలో 38.71 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో ఆదివారం సాయంత్రానికి 38.718 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 641 క్యూసెక్కుల వంతున ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి డెల్టాకు 4100, ఉత్తర, దక్షిణకాలువకు 450 క్యూసెక్కుల మేర విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 93.851 మీటర్ల నీటిమట్టం నమోదైంది. సగటున 195 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 17.44 టీఎంసీలు


రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 17.442 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయ ఈఈ సురేష్ తెలిపారు. సాగు, తాగు నీటికి సత్యసాయిగంగ కాలువ ద్వారా 2000, పిన్నేరువాగుకు 150, మొదటి బ్రాంచ్ కాలువకు 50, లోలెవల్ స్లూయిస్‌కు 170, ఎడమ కాలువకు 180 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నామని వివరించారు.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు

రూ.50 గదులు – ఖాళీ లేవు

రూ.100 గదులు – ఖాళీ లేవు

రూ.500 గదులు – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,765
సవర	రూ.22,120
వెండి కిలో	రూ.40,700
గ్రాము రిటైల్ ధర	రూ.40.70

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	* 96
లేయర్	* 54
బ్రాయిలర్ చికెన్	*156
స్కిన్‌లెస్ చికెన్	* 182
లేయర్ చికెన్	* 92

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	400	800	100
గూడూరు	600-800	900-1800	300-600

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 31.4°/ కనిష్టం: 22.0°

నేడు

తేలికపాటి గాలులు వీస్తాయి. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఆహ్లాదకరంగా ఉంటుంది. గరిష్టం 31 డి.సె. కనిష్టం 22 డి.సె.

మంగళవారం

తేలికపాటి గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఆహ్లాదకరంగా ఉంటుంది. గరిష్టం 31 డి.సె. కనిష్టం 22 డి.సె.

బుధవారం

ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది వాతావరణం పొడిగా ఉంటుంది గరిష్టం 32 డి.సె. కనిష్టం 22 డి.సె.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.2°/14.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.30	జనపథం
ఉ.11.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ

ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో

ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్




స్టార్ మూవీస్

ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్

ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా

ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

రుణం పేరుతో టోకరా!

గూడూరు: తానో మీడియా ప్రతినిధినని, బ్యాంకుల్లో రుణాలు ఇప్పిస్తానంటూ పలువుర్ని మోసం చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ యువకుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, సీఐ సుబ్బారావు వివరాలు వెల్లడించారు. దొరవారిసత్రం మండలం మచ్చలగుంట గ్రామానికి చెందిన నెల్లూరు సునీల్‌కుమార్ ప్రస్తుతం గాంధీనగర్‌లో నివాసముంటున్నాడు. అతను గూడూరు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నాడు. అదే ఆస్పత్రిలో పనిచేస్తున్న గూడూరుకు చెందిన ఓ మహిళ రుణం కోసం బ్యాంకులో దరఖాస్తు చేసుకున్నట్లు తెలుసుకున్నాడు. సునీల్‌కుమార్ ఆమె, భర్త ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబర్‌ను సేకరించాడు. సదరు మహిళకు తెలియకుండానే ఆమె భర్త పొలాల వెంకటేశ్వర్లుకు ఫోన్ చేశాడు. వారికి రూ.2 లక్షల రుణం మంజూరైందని, వెంటనే తాము చెప్పిన బ్యాంకు ఖాతాకు రూ.15 వేలు జమచేయాలని చెప్పాడు. దీంతో బ్యాంకు వారే ఫోన్ చేసి ఉంటారనుకున్న వెంకటేశ్వర్లు.. ఖాతా నంబరు చెపితే వెంటనే జమచేస్తానని చెప్పారు. దీంతో సునిల్ కుమార్ తన ఖాతా నంబరు ఇవ్వకుండా, అదే ప్రాంతంలో నివాసముంటున్న పిగిలాల శేషమ్మకు మాయమాటలు చెప్పి ఆమె ఖాతా నంబరు ఇచ్చి.. అందులో వెంకటేశ్వర్లు జమ చేసిన నగదు మొత్తాన్ని డ్రా చేసుకున్నాడు. ఇలా కొన్నాళ్లు గడిచాక వెంకటేశ్వర్లు తమకు బ్యాంకు ద్వారా రుణం మంజూరై ఉంటుందని వెళ్లి బ్యాంకు అధికారులను రుణం విషయమై ప్రస్తావించగా, ఏ రుణమూ మంజూరు కాలేదని బ్యాంకర్లు సమాధానం ఇచ్చారు. దీంతో తాము మోసపోయామని గుర్తించిన ఆ దంపతులు 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గతంలో కూడా సునీల్‌కుమార్ వెంకటాచలం పోలీసులను తాను మీడియా ప్రతినిధినంటూ మోసం చేసినట్లు, అలాగే గూడూరు, కోట, నెల్లూరు ప్రాంతాల్లో పలువుర్ని మోసం చేసినట్లు సునీల్‌కుమార్‌పై కేసులున్నాయని సీఐ సుబ్బారావు తెలిపారు.


పోలీసుల అదుపులో సునీల్‌కుమార్

9న సీపీఎస్‌పై ఆందోళన


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీఎన్జీఓ నాయకులు

నెల్లూరు(పొగతోట):

సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని ఈ నెల 9న ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎన్జీఓ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్‌రావు, వై రమణారెడ్డి తెలిపారు. నగరంలోని ఎన్జీఓ హోమ్‌లో నెల్లూరు, రాపూరు, బుచ్చిరెడ్డిపాళెం తాలూకాల నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ల క్యాలెండర్లను ఆదివారం వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పెంచలరావు, బీ వెంకటేశ్వర్లు, సతీష్, రామకృష్ణ, ఎన్ విజయలక్ష్మి, ప్రేమలత, కిరణ్, పద్మ, సునీత, ఝాన్సీ, వేణు, రాజేశ్వరీ, దేవకువర్, మల్లికార్జునరావు, సుశీల, చిరంజీవి పాల్గొన్నారు.

సందర్శకుల సందడి

■ పక్షుల కేంద్రంలో విదేశీ పక్షుల కిలకిలరావాలు


కడప చెట్లపై పిల్లలను పొదిగిన నత్తగుల్ల కొంగలు

దొరవారిసత్రం:

దొరవారిసత్రం మండలం నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో విడిది చేసే పలు రకాల విదేశీ విహంగాలు ప్రస్తుతం పిల్లలు పొదిగి సందడి చేస్తున్నాయి. పక్షి పిల్లల కిలకిలరావాలు పక్షి ప్రేమికులను ఆకట్టుకుంటు న్నాయి. ఇందులో ముఖ్యంగా స్థానికంగా ప్రసిద్ధి చెందిన గూడబాతులు, నత్తగుల్లకొంగలు, తెల్లకంక ణాయిలు తదితర పక్షులు చెరువులోని కడప చెట్లలోని గూళ్లలో పొదిగిన పిల్లలపై ఎండ పడకుండా పెద్ద పక్షుల రెక్కల కింద కాపాడే దృశ్యాలు, పక్షుల వేటకు వెళ్లి పిల్ల లకు మేత పెట్టే సన్నివేశాలు సందర్శకులను ఆకట్టు కుంటున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో చెన్నై, తిరుపతి తదితర ప్రాంతాల నుంచి సందర్శకులు ఉదయమే కేంద్రానికి చేరుకుని విడిది చేసే విహంగాలను తిలకించి సాయంత్రం వరకు పక్షుల కేంద్రంలోనే గడిపారు. ఇప్పటికే పక్షుల కేంద్రంలో వందల సంఖ్యలో గూడబాతులు, తెల్లకంకణాయిలు, నత్తగుల్లకొంగలు, స్వాతికొంగలు, నీటికాకులు విడిది చేస్తున్నాయి.

కొనసాగుతున్న మరమ్మతులు

పక్షుల కేంద్రంలోని పర్యావరణ కేంద్రంలో ప్రస్తుతం వన్యప్రాణి విభాగం అధికారులు మరమ్మతులు చేపట్టడంతో కృత్రిమ విహంగాల ప్రదర్శనతోపాటు విదేశీ విహంగాల జీవనశైలీ చిత్రాలు ప్రదర్శన కూడా లేకుండాపోయింది. దీంతీ సుదూరు ప్రాంతాల నుంచి విహంగాలను వీక్షించేందుకు విచ్చేసే సందర్శకులు వాటిని వీక్షించకుండానే తిరిగి వెళ్లాల్సి వస్తోంది. పక్షుల పండగ లోపు ఈ పనులన్నీ పూర్తి చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని పర్యాటకులు కోరుతున్నారు.

ఆకట్టుకుంటున్న ఏర్పాట్లు

పక్షుల కేంద్రంలో సంబంధిత అధికారులు పర్యాటకుల కోసం వివిధ ఏర్పాటు చేశారు. ఇప్పటికే సందర్శకులు సేద తీరే విధంగా బెంచీలను వివిధ ఆకృతుల్లో పర్యావరణ కేంద్రం, చెరువు కట్టపై ఏర్పాటు చేశారు. అదే విధంగా కేంద్రంలో దారి పొడవున బోర్డుల్లో పక్షుల బొమ్మలను అందంగా పేయింటింగ్‌తో తీర్చిదిద్దారు. అంతేకాకుండా పిల్లలను ఆకట్టుకునే విధంగా ఈసీ సెంటర్ వద్ద పిల్లల పార్కును అభివృద్ధి చేశారు.




పక్షుల కేంద్రంలో తాబేలు ఆకృతిలో బెంచీలు


పక్షుల కేంద్రంకి ఉత్సాహంగా విచ్చేస్తున్న చిన్నారులు


చెంగాళమ్మ ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా వేసిన సెట్


చెంగాళమ్మ ఆలయం లోపల ప్రత్యేక అలంకారం

నూతన సంవత్సర వేడుకలకు
చెంగాళమ్మ ఆలయం ముస్తాబు

సూళ్లూరుపేట: నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని వచ్చే భక్తుల సౌకర్యార్థం సూళ్లూరుపేట పట్టణంలోని చెంగాళమ్మ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. స్థానిక చౌడేశ్వరి సంఘానికి చెందిన మహిళలు పువ్వులతో రంగవల్లులను తీర్చిదిద్దారు. కొత్త సంవత్సరాదికి సోమవారం స్వర్ణాభరణ శోభిత అలంకారంతో అమ్మవారి దర్శనభాగ్యం ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం శుభోదయ వేళలో వేదపారాయణంతో అమ్మవారికి అభిషేకం, అర్చన అనంతరం సోమవారం తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. నూతన సంవత్సరం అమ్మవారి సేవలకు ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి–లక్ష్మీగీత, రవీంద్ర సన్నారెడ్డి–మమత, తానంకి నానాజీ–ప్రతిమ, కళత్తూరు సుబ్బులురెడ్డి–సుశీలమ్మ, బద్దెపూడి జగదీష్–మమత, పెమ్మారెడ్డి మునికృష్ణారెడ్డి–ప్రభావతమ్మ, కోళ్లపూడి నరసారెడ్డి–లక్ష్మి, వేనాటి సురేష్‌రెడ్డి–నిషిత, అలవల సత్యనారాయణ–విశాలాక్షమ్మ, ముప్పాళ్ల శ్రీహరిరెడ్డి–ఉష, ముప్పాళ్ల గోపాల్‌రెడ్డి–భగవతి, మారంరెడ్డి రమణారెడ్డి–సుధారాణి, వేణుంబాక సూర్యనారాయణరెడ్డి–శైలజ, మీజూరు రామకృష్ణారెడ్డి–కల్పన, చెరుకుపల్లి రామ్‌కుమార్–శ్రీలక్ష్మి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించనున్నారని చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్, చలువ పందిళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న పాలకమండలి చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి

జెన్‌కోలో 10 తర్వాత విద్యుత్ ఉత్పత్తి

ముత్తుకూరు: నేలటూరులోని దామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో సుమారు 40 రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి జనవరి 10వ తేదీ తర్వాత పున:ప్రారంభించనున్నట్లు ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులు సూచన ప్రాయంగా అంగీకరించారని చెప్పారు. ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 2 లక్షల కుపైగా బొగ్గు నిల్వలున్నాయని పేర్కొన్నారు. మరో మూడు రోజుల్లో 70 వేల టన్నుల బొగ్గు లోడుతో నౌక ఒకటి పోర్టులో లంగరు వేయనుందని తెలిపారు.



రాజరాజేశ్వరి సన్నిధిలో ఉపరాష్ట్రపతి సతీమణి


వెంకయ్యనాయుడు సతీమణి ఉషారాణికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

నెల్లూరు(బృందావనం): ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సతీమణి ఉషారాణి ఆదివారం స్థానిక కరెంటాఫీస్ సెంటర్ సమీపంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి, దేవాదాయ, ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్, నెల్లూరు వేగూరు రవీంద్రరెడ్డి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరాం, ఆలయ ప్రధాన అర్చకుడు తంగిరాల రాధాకృష్ణశర్మ ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.
















కలగానే వ్యవసాయ కళాశాల

- నెరవేరని నేతల హామీ
- జిల్లాలో సాగుకు ప్రాధాన్యం
- చొరవ చూపని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి



బాపట్లలోని వ్యవసాయ కళాశాల

నెల్లూరు(సెంట్రల్): వ్యవసాయ రంగంలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన జిల్లాలో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల.. కలగానే మిగిలిపోతోంది. నెల్లూరు జిల్లాలో ఒక వైపు డెల్టా.. మరోవైపు మెట్ట ప్రాంతాలు న్నాయి. డెల్టా ప్రాంతాల్లో వరిని ప్రధానంగా సాగు చేస్తారు. సోమశిల, కనిగిరి, కండలేరు, సర్వేపల్లి రిజర్వాయర్ల కింద ఏటా లక్షలాది ఎకరాల్లో వరిని సాగు చేస్తున్నారు. నీటి లభ్యత ఉంటే రెండో పంటకు కూడా అవకాశం ఉంది. మరో వైపు మెట్ట ప్రాంతంలో మినుము, పెసర, పొగాకు, కంది, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు లాంటి పంటలను సాగు చేస్తున్నారు. దీంతో పాటు ఉద్యాన పంటలైన నిమ్మ, బత్తాయి సాగు చేస్తూ రైతులు జీవనం సాగిస్తున్నారు.

వివిధ పంటలను సాగు చేస్తూ.. మంచి దిగుబడులు సాధిస్తున్న జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తామని గతంలో నేతలు హామీలు ఇచ్చారు. ప్రస్తుతం డిగ్రీలో వ్యవసాయ కోర్సు చదవాలంటే తిరుపతి, బాపట్ల లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. జిల్లాలో ఏటా వందలాది మంది విద్యార్థులు వ్యవసాయ కోర్సు వైపు మక్కువ చూపుతున్నారు. ప్రభుత్వ పరంగా కళాశాలల్లో సీట్లు తక్కువగా ఉండటంతో కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వెళ్లి అక్కడి ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్నారు. ఈ రాష్ట్రాల్లో కోర్సు చేసేందుకు ఏటా లక్షలాది రూపాయలను వెచ్చించాల్సి వస్తోంది. అంతేగాక రాను పోను కూ డా ప్రయాస పడాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల కాలంలో డిగ్రీ, పీజీలలో వ్యవసాయ కోర్సును చేసేందుకు పలువురు బాలికలు ఆసక్తిని కనబరుస్తున్నారు. వీరికి తగినంతగా కళాశాలలు లేకపోవడంతో ప్రైవేటు కళాశాలలను ఆశ్రయిస్తున్నారు.

బాలికల్లో ఆసక్తి అధికం

వ్యవసాయ కోర్సుల్లో బాలుర కంటే బాలికలే ఆసక్తి కనబరుస్తున్నారు. వ్యవసాయాధికారుల్లో కూడా మహిళలు అధికంగా ఉన్నారు. సస్యరక్షణ పరంగా సూచనలు ఇస్తూ మంచి దిగుబడి సాధించేలా సహకరిస్తున్నారు. బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో భాగంగా తిరుపతిలోని కళాశాలలో చదివే విద్యార్థులు ఆరు నెలల పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ రైతులతో కలిసి పంటను వేసి అది పూర్తయ్యే వరకూ వారితో మమేకమవుతారు. జిల్లాలో పలువురు ఉన్నత విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఆరాటపడకుండా వ్యవసాయం వైపు ఆసక్తిని కనబరుస్తున్నారు. వీరికి సరైన మార్గదర్శనం చేసేందుకు కళాశాల లేకపోవడంతో పలుమార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ పరిశోధన స్థానాలు.. కృషి విజ్ఞాన కేంద్రాలు, డాట్ సెంటర్, ఆత్మ, వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులున్నా వారి సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదు. వ్యవసాయ కళాశాల ఉంటే అక్కడ జరిగే పరిశోధనలు జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతేగాక ఇక్కడి విద్యార్థులలకు కూడా సులభంగా కోర్సు చేసేందుకు అవకాశం కలుగుతోంది.

చొరవ చూపని మంత్రి సోమిరెడ్డి

జిల్లాకు చెందిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. అంతేగాక డాక్టర్ ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతిగా జిల్లాకు చెందిన డాక్టర్ వల్లభనేని దామోదర్ నాయుడు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన ఇద్దరు కీలకమైన స్థానాల్లో ఉండటంతో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల వస్తుందని పలువురు ఆశాభావంతో ఉన్నారు. కాని ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా మంత్రి, ఉప కులపతితో పాటు అధికారులు స్పందించి జిల్లాకు వచ్చే విద్యా సంవత్సరంలోనైనా కళాశాల ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అభివృద్ధి పథంలో జెడ్పీని నడిపిస్తున్నాం

- ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడం అన్యాయం
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోనే సంతృప్తి
- మూడున్నరేళ్ల పాలనపై జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

నెల్లూరు(అర్బన్): అభివృద్ధి పనులకు నిధులు చాలకున్నా.. ప్రభుత్వం గ్రాంట్‌లు నిలిపివేసినా.. ఉన్న కొద్ది పాటి నిధులతోనే జిల్లా పరిషత్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆయన చైర్మన్ అయి మూడున్నరేళ్లు కావస్తున్న సందర్భంగా నూతన సంవత్సరం–2018ను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని జెడ్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే అర్ధంతరంగా ఆగిపోయిన జెడ్పీ కార్యాలయానికి రూ.2కోట్ల నిధులు మంజూరు చేయించి పూర్తి చేయించినట్లు పేర్కొన్నారు. మరుగున పడిన జెడ్పీ అతిథి భవనాన్ని రూ.30లక్షలతో మరమ్మతులు చేయించినట్లు చెప్పారు. జెడ్పీ పాఠశాలలు, హాస్టళ్లలో రూ.2కోట్లతో టాయిలెట్స్, ఇతర మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు మార్గదర్శిని పుస్తకాన్ని రూ.50లక్షలతో ప్రచురించి, విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని మిగతా జిల్లాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం కూడా కాపీరైట్స్ గురించి అడుగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పనులు తనకు ఎంతో సంతృప్తి నిచ్చాయన్నారు. అలాగే 2014–15లో రూ.5 కోట్లతో జిల్లా అంతటా తాగునీటి బోర్లు వేయించామన్నారు. 2015–16లో ఒకేసారి 900 బోర్లు వేయించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగించడం గొప్ప విషయమన్నారు. తాను పదవీ బాధ్యతలు చేపట్టే సమయానికి జెడ్పీ రూ.10 కోట్ల లోటు బడ్జెట్‌తో ఉందన్నారు. గతంలో ప్రభుత్వం నుంచి గ్రాంట్‌లు, ఆర్థిక సంఘం నిధులు, ఇసుక సీనరేజీ జెడ్పీకి ప్రధాన ఆదాయ వనరులుగా ఉండేవన్నారు. తాను బాధ్యతలు చేపట్టాక అవన్నీ ఆగిపోయాయని తెలిపారు. అలాగే జిల్లాస్థాయిలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు చొప్పున నగదు బహుమతులను, నియోజకవర్గ స్థాయిలో కూడా ఇలాగే అందిస్తున్నామన్నారు. గ్రిగ్స్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు రూ.2.70కోట్లతో వలలు, సైకిళ్లు, వికలాంగులకు రూ.15లక్షలతో ట్రై సైకిళ్లు, అన్ని మండలాల్లో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీతో పాటు, కారుణ్య నియామకం కింద 72 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.

సిబ్బంది లేకపోవడం బాధాకరం

జెడ్పీ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు వాచ్‌మెన్లు, స్వీపర్ల కొరత తీవ్రంగా ఉండటం బాధాకరమన్నారు. ఏ ప్రభుత్వమైనా విద్యకు అధిక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

మా(జెడ్పీ) డబ్బులు మాకివ్వాలి

అన్ని జిల్లాల్లో జరిగిన తీరుకు విరుద్ధంగా జెడ్పీ నుంచి ఉద్యోగులకు 2004 నుంచి రూ.28 కోట్లు పింఛన్లు చెల్లించామన్నారు. వాస్తవానికి పింఛన్లు ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా చెల్లించాల్సి ఉందన్నారు. తాను బాధ్యతలు చేపట్టాక లోపాన్ని గుర్తించి ట్రెజరీ ద్వారా ఉద్యోగులకు పింఛన్‌లు ఇచ్చే ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు మా(జెడ్పీ) పరంగా చెల్లించిన నిధులు రూ.28 కోట్లు రీయింబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇవి వస్తే అభివృద్ధి పనులకు డోకా ఉండదన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామని వివక్ష చూపకుండా ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. తమకు సహకరించిన అధికార, ప్రతిపక్ష ప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు.

జగన్ పాదయాత్రలో ఎమ్మెల్యే రామిరెడ్డి


జగన్‌తో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని తిమ్మారెడ్డి పాలెంలో జగన్‌తో పాటు నడిచారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కావలి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల ప్రజ లు పాడి పంటలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

స్వర్ణ కార్మిక సంఘానికి అండగా ఉంటా

- నగర ఎమ్మెల్యే అనిల్


క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు(సెంట్రల్): స్వర్ణ కార్మిక సంఘానికి ఎల్లప్పుడు తాను అండగా ఉంటానని నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు. నగరంలోని చిన్నబజారు కొరడావీధిలో సింహపురి స్వర్ణకార కార్మిక పరస్పర సహాయక సహకార సంఘం 2018 క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వర్ణకార కార్మికుల సమస్యలపై గతంలో అసెంబ్లీలో తాను మాట్లాడటం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. జనవరిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరుకు వచ్చినప్పుడు తప్పకుండా స్వర్ణకారుల సమస్యలను, డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రియాజ్, నాయకులు ఎస్.సురేష్, వి.మహేష్, ఎస్‌ఆర్ ఇంతియాజ్, జయకృష్ణారెడ్డి, దుష్యంత్, శంఖర్, ప్రభాకర్, చంద్ర, హనుమాచారి పాల్గొన్నారు.

బీటీఏ కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కిలివేటి తదితరులు

నాయుడుపేటటౌన్: పేద విద్యార్థుల అభ్యున్నతికి బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) చేస్తున్న కృషి అభినందనీయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నివాసంలో బీటీఏ 2018 డైరీలను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, బీటీఏ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులు నవోదయ ఎంట్రన్స్‌తో పాటు గురుకులాల్లో అర్హత పరీక్షలకు నిరుపేద విద్యార్థులను ఎంపిక చేసి, ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే గ్రామాల్లో పేద విద్యార్థులను గుర్తించి వారి విద్యాభివృద్ధికి బీటీఏ కృషిచేయాలన్నారు. ఇందుకు తనవంతు సహయ సహకారాలు ఎప్పడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఏ ఫౌండర్ నూకలపాటి రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు కె.మునస్వామి, అదనపు ప్రధాన కార్యదర్శి మాసా ప్రసాద్, బీటీఏ జిల్లా అధ్యక్షుడు జి.శేఖర్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమేష్, జాతీయ ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





నవ సంకల్పం

Praja Sankalpa Yaatra

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





...కరణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



‘అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు’ అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

‘పట్టు’తప్పుతున్నాం!



‘పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..’ అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్లబైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



‘అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా’ అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



‘డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం’ అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

నిరాశ్రయులకు పునరావాసం కల్పించాలి

■ **నగర ఎమ్మెల్యే అనిల్**


బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని సాలుచింతల ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతతో నిరాశ్రయులైన బాధితులకు పునరావాసం కల్పించాలని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సాలుచింతల ప్రాంతానికి చెందిన ఇళ్లు కోల్పోయిన బాధితులను కార్పొరేటర్ దేవరకొండ అశోక్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంబయి రోడ్డు విస్తరణ పేరుతో సుమారు 150 ఇళ్లను కూల్చివేయడం జరిగిందన్నారు. నాలుగురోజులు గడుస్తున్నా ఇంత వరకు పునరావాసం కల్పించలేదన్నారు. మంత్రి, కలెక్టర్ అనుకుంటే ఒక్క రోజులోనే ప్రత్యామ్నాయం చూపవచ్చన్నారు. బాధితులు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్‌కు అనుకూలంగా ఉండడంతో పునరావాసం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కోవూరు నియోజవర్గానికి చెందిన వారికి టీడీపీ అధికారంలో ఉండడంతో పునరావాసం కల్పిస్తున్నారన్నారు. రోడ్డున పడిన బాధితులను పట్టించుకోకుండా ఇంటింటికీ టీడీపీ విజయోత్సవ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. జనార్దన్‌రెడ్డి కాలనీలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరుగుతుందన్న తన మాటకు కట్టుబడి ఉన్నానని, ధైర్యం ఉంటే మంత్రి నారాయణ తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. పేద ప్రజలపై మీలాగా నీచ రాజకీయాలుచేసే సంస్కృతి తనది కాదన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేస్తానని , గెలుపోటములు భగవంతుడి నిర్ణయమన్నారు. బాధితులకు నాలుగు రోజుల్లో న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని, రేపటిలోగా న్యాయం చేయని పక్షంలో ప్రజా సంఘాలతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర, నాయకులు ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

పనుల నాణ్యతపై పశ్నిస్తే బెదిరింపులా!

■ **నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): అండర్ డ్రెయిన్ నిర్మాణ పనుల నాణ్యతను ప్రశ్నించిన ప్రజలను కాంట్రాక్టర్ బెదిరించడం ఏమిటని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాబాటలో భాగంగా 93వ రోజైన ఆదివారం ఆయన 21వ డివిజన్ మాగుంట లేఅవుట్‌లో పర్యటించారు. శనివారం రాత్రి బీవీనగర్‌లోని వలగూరు పెంచల్‌రెడ్డి ఇంట్లో బస చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఉదయం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాగుంటలే అవుట్‌లోని ఎంఎస్ఆర్ నగర్ 11వ రోడ్డులో పబ్లిక్‌హెల్త్ శాఖ పర్యవేక్షణలో ఎల్ అండ్‌టీ సంస్థ చేస్తున్న అండర్ డ్రెయిన్ పనులు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారని, ఇదేమని అడిగితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజల ఫిర్యాదుపై సమాధానం చెప్పే వరకు పనులు నిలిపివేయాలని సూచించారు. అడ్డగోలుగా పనులు చేయడమే కాకుండా ప్రజలపైనే దురుసుగా ప్రవర్తిస్తారా..ప్రజలను బెదిరిస్తారా అంటూ సంబంధిత కాంట్రాక్టర్‌ను నిలదీశారు. ప్రజల ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు. తనకు లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ప్రజల నెత్తిన అప్పుల భారం మోపి చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లేకుంటే ప్రశ్నించే హక్కు వారికి ఉందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, ప్రజలను బెదిరించే కాంట్రాక్టర్ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా వాటర్, అండర్ డ్రెయిన్ పనుల్లో నాణ్యత పాటించకుండా ఇష్టారాజ్యంగా చేపడుతుంటే తనకు తెలియజేయాలని కోరారు. నాయకులు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, బట్రెడ్డి కృష్ణారెడ్డి, మేజర్ల మహేష్, బి.శ్రీ ధర్‌రెడ్డి, వెంగళ్‌రెడ్డి, హేమంత్‌కుమార్, విష్ణు, గుణపాటి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నూతనోత్సాహం

నెల్లూరు(సెంట్రల్):

2018 కొత్త సంవత్సరానికి జిల్లా వాసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఘనంగా స్వాగతం పలికారు. 2017కు వీడ్కోలు పలుకుతూనే కొత్త వరవడితో సంబరాలు చేసుకున్నారు. ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది. ప్రధానంగా యువత బైక్‌లపై హల్‌చల్ చేశారు. కనిపించిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కేరింతలు కొట్టారు. నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, నర్తకిసెంటర్, గాంధీబొమ్మ, వీఆర్సీకూడలితో పాటు వేదయాపాళెం, అయ్యప్పగుడి ప్రాంతాలలో యువకులు స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలిపారు.

వాట్సాప్‌తో ప్రత్యేకం

మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలను తెలపడానికి సెల్‌లో ఉన్న కొత్త విధానాలను వాడుకున్నారు. సుదూర ప్రాంతాల్లోని మిత్రులకు, బంధువులతో పాటు చుట్టుపక్కల ఉన్న వారికి కూడా వివిధ రకాల వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్లెక్సీల జాతర

ఏ పండగ వచ్చినా ప్రస్తుతం ఫ్లెక్సీలతో శుభాకాంక్షలు తెలపడం ఓ ట్రెండ్‌గా మారింది. నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీల పండగ వచ్చినట్లు అయింది. ప్రధానంగా రాజకీయ నాయకులకు ఫ్లెక్సీలతో శుభాకాంక్షలు తెలపడానికి చాలా మంది పోటీపడ్డారు.

పూలబొకేలకు గిరాకీ

నూతన సంవత్సరంలో తమకు నచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఇచ్చేందుకు పూలబొకేలను అధికశాతం మంది కొనుగోలుచేశారు. దీంతో బొకేలకు పెద్ద ఎత్తున గిరాకీ పెరిగింది.

వస్త్ర దుకాణాల కిటకిట

నూతన సంవత్సరం అంటే కుర్రకారుకు ముందుగా గుర్తుకొచ్చేది కొత్త బట్టలు. వాటిని కొనుగోలు చేసేందుకు ఆదివారం రాత్రి వరకు వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. ఇక బ్రాందీషాపులు, బార్ల వద్ద అధిక సంఖ్యలో యువకులు చేరడంతో ప్రత్యేక పండగ వాతావరణ కనిపించింది.

సైకత శుభాకాంక్షలు

చిల్లకూరు:నూతన సంవత్సర శుభాంక్షలను తన దైన శైలిలో సైకత శిల్పి తెలియజేశాడు. తీర ప్రాంతంలోని ఏరూరు గ్రామానికి సమీపంలో 2018 నూతన సంవత్సరం పచ్చదనంతో కళకళలాడాలని తెలియజేస్తూ గ్రీనిష్ న్యూ ఇయర్ అని సైకత శిల్పాన్ని రూపొందించాడు. ఆ గ్రామానికి చెందిన సైకత శిల్పి మంచాల సనత్‌కుమార్ ఈ ఏడాది అందరూ బాగుండాలని ఆకాంక్షిస్తూ ఆదివారం చిత్రాన్ని రూపొందించాడు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి

నెల్లూరు(అర్బన్): ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తూ మంచిపేరు తెచ్చుకోవాలని జెడ్పీచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సీఈఓ సీహెచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ రికార్డు, ల్యాబ్, లైబ్రరీ అసిస్టెంట్ల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్, సీఈఓ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ కార్యక్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నైజాం శ్రీనివాసులు, మోహన్‌వంశీ, నాయకులు వంశీకృష్ణ, శ్రీనివాసకుమార్, రియాజ్ అహ్మద్, రమేష్‌బాబు, మాలిక్‌అహ్మద్, మహిళా కార్యదర్శి విమలావతి, ప్రసన్న, చిట్టిబాబు, జ్యోతి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జయహో భారత్


సెయిలింగ్ పోటీల్లో పోటీపడుతున్న తెరచాప పడవలు

■ **ముగిసిన అంతర్జాతీయ సెయిలింగ్ పోటీలు**
■ **ప్రతిభచాటిన భారత్ సెయిలర్లు**

ముత్తుకూరు: మండలంలోని కృష్ణపట్నంపోర్టులో జరుగుతున్న 9వ ఎడిషన్ ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ కాంపిటిషన్ ఆఫ్ ఇండియా పోటీలు ఆదివారం ముగిశాయి. చివరిరోజున జరిగిన ఫైనల్స్‌లో వివిధ దేశాలు నువ్వానేనా అంటూ పోటీ పడ్డాయి. విజేతల వివరాలను కృష్ణపట్నంపోర్టు వర్గాలు విడుదల చేశాయి. లేజర్–47 విభాగంలో భారత్‌కు చెందిన హర్షిత్ తోమర్ ప్రథమ, సమ్‌సు రావు ద్వితీయ, టీ చిత్రేష్ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. లేజర్ రేడియల్ విభాగంలో భారత్‌కు చెందిన విష్ణుశరవణన్ ప్రథమ, కెనెడాకు చెందిన ట్యాయ్ స్టెఫినెక్ ద్వితీయ, భారత్‌కు చెందిన గోవింద బైరాగి తృతీయ స్థానాలు సాధించారు. లేజర్–420 విభాగంలో భారత్‌కు చెందిన అన్వన్య బేహాన్ ప్రథమ, భరత్ ద్వితీయ, పునీత్‌కుమార్ సాహు తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ విభాగంలో ఇండోనేషియాకు చెందిన రామ్‌దాన్ టిటో ప్రథమ, స్వీడన్‌కు చెందిన అలెగ్జాండర్ బేదిన్ ద్వితీయ, భారత్‌కి చెందిన ఈ దుర్గాప్రసాద్ తృతీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ గ్రీన్ విభాగంలో భారత్‌కు చెందిన బేతమల్ల సచిన్ ప్రథమ, పీ విశ్వనాథ్ ద్వితీయ, ఆర్యన్ ఆనంద్ తృతీయ స్థానాలు సాధించారు. కృష్ణపట్నంపోర్టులో మొదటిసారిగా నాలుగు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 11 దేశాలకు చెందిన 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి నుంచి అన్ని విభాగాల్లో భారత్ తన ఆధిపత్యం కొనసాగించింది. పోర్టు సౌత్ బెర్తుల వద్ద రాత్రి విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం, కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు.

ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెల్లూరు(సెంట్రల్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ కలిసిమెలసి, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

➟ వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి భగవంతుని ఆశీస్సులతో కొత్త సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది కొత్త ఉషస్సుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

➟ **నెల్లూరు(అర్బన్):** జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జిల్లా ప్రజలకు ఓ ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు సంమృద్ధిగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

➟ నెల్లూరు నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ నగర ప్రజలకు ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆంకాంక్షించారు.

➟ **నెల్లూరు(పొగతోట):** జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆర్ ముత్యాలరాజు, జాయింట్ కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్ ఆదివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అకాంక్షించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, పండ్లు తీసుకురావద్దని కోరారు.

➟ **నెల్లూరు సిటీ:** గోమతినగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాల వల్లవన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కన్నబాబు ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో డైరెక్టర్ మొహిద్దీన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ చంద్రయ్య పాల్గొన్నారు.

➟ **నెల్లూరు(క్రైమ్):** జిల్లా ప్రజలకు ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మెరుగైన శాంతిభద్రతలు అందించేందుకు పోలీసు యంత్రాగం కృషి చేస్తుందన్నారు.

క్యాంప్ కార్యాలయంలో వేడుకలు రద్దు

ఏటా నూతన సంవత్సరం రోజున ఎస్పీని పోలీసు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలపడం ఆనవాయితీ. అయితే అందుకు భిన్నంగా ఈ ఏడాది ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ వేడుకలను రద్దు చేశారు. శుభాకాంక్షలు తెలిపేందుకు క్యాంపు కార్యాలయానికి ఎవరూ రావొద్దని ఆదేశాలు జారీచేశారు.

ఆత్మకూరులో ముగిసిన గ్రిగ్స్ పోటీలు



విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం



క్రీడల ముగింపు వేడుకల్లో విద్యార్థులు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 3 రోజులుగా జరుగుతున్న 96వ గ్రిగ్స్ మెమోరియల్ క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 56 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ముగింపు వేడుకల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇందూరు నరసింహారెడ్డి, అభిరామ్ ఆస్పత్రి ఎండీ కోడూరు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇందూరు వెంకటరమణారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, కౌన్సిలర్ నందవరం మిరియం పాల్గొని విజేతలకు బహుమతులందచేశారు. పోటీలను ఉపాధ్యాయులు పచ్చవ తిరుపతయ్య, సి.వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసులు, కె.జనార్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పర్యవేక్షించారు.

విజేతల వివరాలు

● **సీనియర్ బాలుర విభాగంలో**

ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్ ఫుట్‌బాల్, హాకీ, బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచింది. వాలీబాల్‌లో సోమశిల జెడ్పీ హైస్కూల్, సాఫ్ట్‌బాల్‌లో సంగం జెడ్పీ హైస్కూల్, బాల్‌బ్యాడ్మింటన్‌లో నాగులవెల్లటూరు జెడ్పీ హైస్కూల్, షటిల్ బ్యాడ్మింటన్‌లో సంగం జెడ్పీ హైస్కూల్, త్రోబాల్‌లో తూర్పుపల్లి జెడ్పీ హైస్కూల్, హ్యాండ్‌బాల్‌లో రేవూరు జెడ్పీ హైస్కూల్, ఖోఖోలో శ్రీకొలను జెడ్పీ హైస్కూల్, కబడ్డీలో దువ్వూరు జెడ్పీ హైస్కూల్, రెజ్లింగ్‌లో ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాల జట్లు విజేతలుగా నిలిచాయి.

జూనియర్ బాలుర విభాగంలో

ఖోఖోలో శ్రీకొలను, కబడ్డీలో దువ్వూరు, టెన్నికాయిట్‌లో తూర్పుపల్లి, రెజ్లింగ్‌లో ఆత్మకూరు జట్లు విజేతలుగా నిలిచాయి.



గ్రిగ్స్ పోటీల్లో ఒక క్రీడా దృశ్యం

సీనియర్ బాలికల విభాగంలో

సాఫ్ట్‌బాల్‌లో సంగం జెడ్పీ హైస్కూల్, హాకీలో ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాల, వాలీబాల్‌లో సంగం ఏపీడబ్ల్యూఆర్ఎస్, ఖోఖోలో కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్, కబడ్డీలో శ్రీకొలను జెడ్పీ హైస్కూల్, బాస్కెట్‌బాల్‌లో ఆత్మకూరు వెస్ట్ హైస్కూల్, త్రోబాల్‌లో రేవూరు జెడ్పీ హైస్కూల్, షటిల్‌లో ఎల్ఆర్‌పల్లి, బాల్ బ్యాడ్మింటన్‌లో శ్రీకొలను జట్లు విజేతలుగా నిలిచాయి.

జూనియర్ బాలికల విభాగంలో

కబడ్డీలో అనంతసాగరం, ఖోఖోలో గుంపర్లపాడు, టెన్నికాయిట్‌లో కావలియడవల్లి జట్లు విజేతలుగా నిలిచాయి.

వ్యక్తిగత చాంపియన్లు

● **సీనియర్ బాలుర విభాగంలో**

రేవూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి డి.వెంకటకృష్ణ, సోమశిల ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ విద్యార్థి టి.అమర్‌నాథ్, సీనియర్ బాలికల విభాగంలో శ్రీకొలను జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.మహిత, వి.మానస దక్కించుకున్నారు.

చెన్నైకి కండలేరు జలాలు



కండలేరు నుంచి విడుదలవుతున్న తెలుగుగంగ జలాలు

రాపూరు: కండలేరు జలాశయం హెడ్‌రెగ్యులేటర్ నుంచి ఆదివారం చెన్నై నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు నీటిని విడుదల చేశారు. ఇప్పటికే ఇక్కడి నుంచి నెల్లూరు, చిత్తూరులకు తాగు, సాగునీటిని విడుదల చేస్తున్నారు. కాగా చెన్నైలో ఇటీవల తాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం నీరు ఏపీని కోరింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని ఆదేశించడంతో అధికారులు జలాలను సత్యసాయిగంగ కాలువకు పెంచి 2200 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నారు. ఫలితంగా చెన్నైకి గంగ జలాలు పరవళ్లు తొక్కుతూ పరుగులీస్తున్నాయి. ఈ జలాలు సోమవారానికి చెన్నైకి చేరుతాయని కండలేరు జలాశయం అధికారులు తెలిపారు.

పెంచలకోనకు ప్రత్యేక బస్సులు



పెంచలకోన బస్సు వద్ద ప్రయాణికుల రద్దీ

రాపూరు: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనకు నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాపూరు, నెల్లూరుల నుంచి 7 బస్సులు నడపుతున్నట్లు రాపూరు డిపో మేనేజర్ ఫయాజ్ అహ్మద్ తెలిపారు. వీటిలో ఆదివారం రాత్రి 3, సోమవారం 4 బస్సులను నడుపుతామని వివరించారు.

నృత్యంలో చిన్నారుల ప్రతిభ



అవార్డులను అందుకుంటున్న చిన్నారులు

కావలి: విజయవాడలోని మాతినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జాతీయ సమైక్య నృత్యోత్సవం ఆదివారం జరిగింది. ఇందులో కావలికి చెందిన శ్రీవిఘ్నేశ్వర నృత్య కళానిలయం విద్యార్థినులు చతుష్ణ, నేహ, ఐశ్వర్య, సాహిత్య, పూజిత, సాహితి, అమృత, శ్వేత, దివిత, దివ్యశ్రీ, మహిత, లిఖిత, ఆషా, జాహ్నవి ప్రతిభ చూపారు. దీంతో వీరి పేర్లు 'హానర్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో నమోదయ్యాయి. ఈ సందర్భంగా వారి గురువులైన నట్యాచార్య ముత్యంశెట్టి ఉమామహేశ్వరరావు, యశ్వంతిలను నిర్వాహకులు సన్మానించి, చిన్నారులకు అవార్డులను అందజేశారు.

మహాసభలను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

విడవలూరు: ఈ నెల 6, 7 తేదీల్లో విడవలూరులో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, శ్రీరాములు కోరారు. ఈ మేరకు విడవలూరులో ఆదివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం అగ్రనేతగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన విడవలూరులో తొలిసారిగా జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తుళ్లూరు గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

కండలేరు ఈఈగా కృష్ణకుమార్

రాపూరు: కండలేరు జలాశయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కృష్ణకుమార్ నియామకానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ఆదివారం అందాయని జలాశయం అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈయన గాలేరు నగరి ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న ఈఈ సురేష్‌బాబు సోమశిలకు బదిలీ అయ్యారు. కృష్ణకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

జనవరి 6 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

వింజమూరు: వింజమూరు బీసీకాలనీలోని క్రీడా మైదానంలో జనవరి 6 నుంచి బీసీసీపీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.12,116, రన్నర్స్‌కు రూ.8,116 నగదు బహుమతి అందజేస్తామన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు కూడా ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి జనవరి 5లోగా తమ జట్టును నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8977501143, 7287819800 నంబర్లకు ఫోన్ చెయ్యొచ్చన్నారు.

ఘనంగా అచ్చమాంబ పొంగళ్లు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మర్రిపాడు: మండలంలోని పొంగూరు మాలిచెలో కొలువైన అచ్చమాంబ పేరంటాళ్ల ఆలయం వద్ద ఆదివారం ఘనంగా పొంగళ్లు పొంగించి నైవేద్యాలను సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు ఉదయం నుంచే ఉపవాసాలు ఉండి పొంగళ్లు పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి వెంకటేశ్వర్లు ఉదయాన్నే కుంకుమార్చన, సహస్రనామార్చన, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మధ్యాహ్నం, రాత్రి వేళ అన్నదానం చేశారు. రాత్రి వేళ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

గీత కార్మికుడికి సాయం

కోట: మండలంలోని వీరారెడ్డిసత్రానికి చెందిన కల్లుగీత కార్మికుడు కృష్ణయ్య కుటుంబానికి గౌడ కల్లుగీత కార్మిక, పారిశ్రామిక సంఘం నెల్లూరు తరుపున ఆదివారం ఆర్థిక సాయం అందించింది. కృష్ణయ్య ఇటీవల చెట్టుపై నుంచి పడి గాయాలపాలయ్యాడు. సంఘం ప్రతినిధులు బాధిత కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోవిందయ్య, కల్లుగీత సొసైటీ కార్యదర్శి మల్లికార్జున్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోలీస్ పికెట్

పొదలకూరు:

కండలేరు ఎడమగట్టు కాలువ వద్ద ఆదివారం రెండో రోజు కూడా పోలీస్ పికెట్ కొనసాగుతోంది. సాగునీటి విడుదల విషయంలో వివాదాలు చోటుచేసుకోవడంతో జలవనరుల శాఖాధికారుల ఫిర్యాదు మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామాజంనేయరెడ్డి పొదలకూరుకు సమీపంలోని సంగంరోడ్డు కాలువ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు కాలువ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. కాగా సోమవారం కూడా కాలువ వద్ద పోలీసులు పికెట్ కొనసాగిస్తారని సమాచారం.

ఉపాధి పనుల్లో డొల్లతనం


ఎన్‌బీకాలనీలో నాసిరకంగా నిర్మించిన నాడెప్


నాడెప్‌ల కొలతలు తీస్తున్న తనిఖీ బృందం

■ సామాజిక తనిఖీల్లో బట్టబయలు

వరికుంటపాడు: మండలంలో ఏడాది వ్యవధిలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పనుల్లో పలు అవకతవకలు, అక్రమాలు సామాజిక తనిఖీల్లో వెలుగు చూస్తున్నాయి. మండలంలో రూ.7.58 కోట్లు పనులు జరిగాయి. అందులో పంట సంజీవినీ కుంటలు, నాడెప్‌ల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్, మట్టి, సిమెంట్ రోడ్ల నిర్మాణం, పూడికతీత పనులు, మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టారు. చాలా గ్రామాల్లో కూలీలతో చేయించాల్సిన పనులను యంత్రాలతో చేయించి కూలీల నగదు సొమ్మును స్థానిక నేతలు మింగేశారనే ఆరోపణలు ఉన్నాయి. పలు గ్రామాల్లో పంట సంజీవిని కుంటలను యంత్రాలతో చేయించినట్లు సామాజిక తనిఖీ బృందాలు తనిఖీల్లో గుర్తిస్తున్నాయి. అయితే ఈ అవినీతి బయట పడకుండా ఉపాధి సిబ్బంది నేతలు సోషల్ ఆడిట్ బృందాలపై ఒత్తిడిని పెంచడంతో వారు కూడా నామా మాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సామగ్రి పనుల్లో భారీగానే అవినీతి జరిగిట్లు సమాచారం. నాడెప్‌ల నిర్మాణం తూతూమంత్రంగా సప్లయిర్లు చేపట్టడంతో నెలల వ్యవధిలోనే దెబ్బతిని ఉండటాన్ని తనిఖీ బృందాలు గుర్తించాయి. దీంతో కొంతమంది సప్లయిదారులు అధికార పార్టీ నేతల ద్వారా సామాజిక తనిఖీ బృందాలపై ఒత్తిడి పెంచుతుండటంతో విధులు సక్రమంగా నిర్వహించలేకపోతున్నామని, తనిఖీ బృందాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 27 నుంచి ప్రారంభమైన తనిఖీలు జనవరి 6వ తేదీ వరకు జరగనున్నాయి. ఇప్పటికే ఇస్కపల్లె, గువ్వాడి, తూర్పు రొంపిదొడ్ల, గ్రామాల్లో తనిఖీలు పూర్తిచేశారు. ఉపాధిలో జరిగిన అవినీతి విషయమై తూర్పురొంపిదొడ్ల గ్రామసభలో ఆదివారం అధికార పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో తనిఖీ బృందాలు కూడా కొంత భయాందోళనకు గురవుతున్నాయి. గ్రామసభల సందర్భంగా వివాదాలు తలెత్తే అవకాశాలు ఉండటంతో ఉపాధి సిబ్బంది మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఎన్‌బీకాలనీ, విరువూరు, జి.కొండారెడ్డి పల్లె, తూర్పు రొంపిదొడ్ల, మహమ్మదాపురం, వేంపాడు తదితర గ్రామాల్లో తనిఖీల సందర్భంగా పనుల్లో డొల్లతనం బయట పడినట్లు తెలుస్తోంది. దీంతో మండలంలోని జాతీయ ఉపాధి హామీ సిబ్బందిలో కొంతమేర భయం నెలకొంది. సామాజిక తనిఖీ బృందాలు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన అనంతరం మండలంలో మరింత అవినీతి బట్టబయలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఉపాధి గ్రామసభలో తమ్ముళ్ల ఘర్షణ

■ ఒకరికి తీవ్రగాయాలు

తూర్పురొంపిదొడ్ల(వరికుంటపాడు): మండలంలోని తూర్పురొంపిదొడ్లలో ఆదివారం జరిగిన జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలో టీడీపీలోని రెండు వర్గాల మధ్య జరిగింది. ఈ ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామంలో ఏడాది కాలంలో ఉపాధి హామీ పథకంలో వివిధ పనుల కోసం రూ.29 లక్షల మేర నిధులతో వివిధ పనులు చేపట్టారు. అయితే ఈ పనులకు సంబంధించి మూడు రోజుల నుంచి సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఆయా పనుల్లో గుర్తించిన అక్రమాలను గ్రామ సభలో చదివి వినిపిస్తుండగా టీడీపీ మండల యూత్ నాయకులు మార్నేని రామకృష్ణ ఉపాధి హామీలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తూ గ్రామంలో లేని ఇతర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల పేర్లపై కూలీల నగదును స్వాహా చేశారని ధ్వజమెత్తారు. దీంతో టీడీపీలో మరో వర్గానికి చెందిన సర్పంచ్ మల్లంపాటి చెన్నమ్మ తనయుడు వెంగయ్య జోక్యం చేసుకోవడంతో ఇరువర్గాలు వాగ్వాదానికి దిగాయి. రామకృష్ణ, అతని సోదరుడు మాధవరావు కలిసి వెంగయ్యపై దాడికి పాల్పడ్డారు. దీంతో తలపై తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.


గాయపడిన వెంగయ్య

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్


మద్యం తాగి విధులకు హాజరైన హెచ్‌ఎం పెంచలనరసయ్య (ఫైల్)

దుత్తలూరు: మద్యం తాగి పాఠశాలకు హాజరైన ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ డీఈఓ శ్యామ్యుల్ ఆదివారం మండల విద్యాశాఖాధికారికి ఉత్తర్వులు పంపారు. విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థుల్ని క్రమశిక్షణలో ఉంచాల్సిన బండకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం వై.పెంచలనరసయ్య శనివారం క్రమశిక్షణ తప్పి మద్యం తాగి పాఠశాలకు హాజరైన విషయం తెలిసిందే. దీనిపై గ్రామస్తులు డీఈఓకు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాలతో కావలి డిప్యూటీ ఈఓ సూచనల మేరకు వింజమూరు మండలం ఊటుకూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కనకారావు విచారణ జరిపిన విషయం తెలిసిందే. సస్పెండ్‌కు గురైన పెంచలనరసయ్య గతంలో కూడా నిత్యం మద్యం తాగి పాఠశాలకు వస్తుండటంతో ఆ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పడంతో పలుమార్లు అతన్ని నిలదీసినా ఫలితం లేకుండా పోయింది. ఎంఈఓ షేక్ అల్లాభక్షు కూడా అతన్ని హెచ్చరించారు. కొన్ని రోజులు సక్రమంగా పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుడు శనివారం ఉదయం 11 గంటలకు మద్యం తాగి వచ్చాడు. దీంతో ఆ ఉపాధ్యాయుడిని గ్రామస్తులు నిలదీశారు. గ్రామస్తులకు సమాధానం చెప్పకుండా మూవ్‌మెంట్ రిజిష్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోయిన విషయం విదితమే. విచారణ నివేదిక ఆధారంగా డీఈఓ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు పంపినట్లు ఎంఈఓ అల్లాభక్షు కూడా నిర్ధారించారు.

తెల్లరాయి తరలిస్తున్న టిప్పర్ సీజ్


సీజ్ చేసిన టిప్పర్

చేజర్ల: మండలంలోని చిత్తలూరు, బోడిపాడు మధ్య తెల్లరాయిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను విజి లెన్స్ అధికారులు శనివా రం రాత్రి సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అనంతరం విజి లెన్స్ అధికారులు తనిఖీలు చేసి స్వాధీనం చేసుకున్న లారీతోపాటు నిందితులను పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై బాజిరెడ్డి తెలిపారు.

‘కమాండ్ కంట్రోల్’లో డ్యూటీకి పోటీ


కావలిలో నూతనంగా ప్రారంభించిన పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనం

కావలి: కావలి పట్టణంలోని ఏర్పాటు చేసిన పోలీస్ ‘కమాండ్ కంట్రోల్’ భవనంలో విధులు నిర్వర్తించడానికి పోలీస్ సిబ్బంది పోటీలు పడుతున్నారు. కొత్తగా నిర్మించి ప్రారంభించిన ఈ భవనంలో పని చేయడానికి కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్‌ఐ స్థాయి వరకు ఉండే కనీసం 12 మంది సిబ్బంది అవసరమవుతారని పోలీసు అధికారులు ఒక అంచనాకు వచ్చారు. తొలుత ఇందులో విధులు నిర్వర్తించడానికి పోలీసు సిబ్బంది ఆసక్తి చూపరని, ఎవరిని బలవంతంగా నియమించాలనే ఆలోచనలో అధికారులు ఉన్నాడు. అయితే ఇప్పటికే 30 మందికి పైగా తమకు అక్కడే డ్యూటీలు వేయాలని అధికారుల వద్ద లాబీయింగ్ చేస్తున్నారు. పూర్తిగా ఏసీ సదుపాయం ఉన్న ఈ భవనంలో వీడియో వాల్‌పై సీసీ కెమెరాల నుంచి వచ్చే వీడియో దృశ్యాలను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలి. అలాగే ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు చురుకుదనం, సమయస్ఫూర్తిని కనబరుస్తూ విధులు నిర్వహించాలి. ఇప్పటికే పట్టణంలో ఉన్న 14 సీసీ కెమెరాలతోపాటు మరో 2 కెమెరాలను మంగళవారం సమకూర్చనున్నారు. బుధవారం నుంచి సీసీ కెమెరాలతో పోలీసుల నిఘా ప్రారంభం కానుంది. ఇప్పటికే పట్టణంలో ఉన్న సీసీ కెమెరాలను పోకిరీలు ఇష్ట ప్రకారం తిప్పేశారని స్థానికులు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల పోలీసుల సహకారంతోనే కెమెరాలను అరకొరగా ప్రదేశం కనిపించేటట్లుగా వాటిని యాంగిల్ మార్చేశారని విమర్శలు ఉన్నాయి. పోలీసులు ఉన్నతాధికారులు వీటన్నింటిపై దృష్టి పెట్టి సీసీ కెమెరాల వినియోగం ద్వారా సత్ఫలితాలు సాధించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆటోబోల్తా పలువురికి గాయాలు

బిట్రగుంట: ఆటో బోల్తాపడి పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన బోగోలు మండల చెంచులక్ష్మీపురం సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. చెంచులక్ష్మీపురం నుంచి గృహనిర్మాణ కూలీలతో బోగోలు వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిలో మేకల కిషోర్ తీవ్రంగా గాయపడటంతో 108 వాహనంలో కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఎటువంటి సమాచారం అందలేదని బిట్రగుంట పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ డీఎం బదిలీ

ఉదయగిరి: స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న బి. శ్రీనివాసులరెడ్డిని గుంటూరు ఒకటో డిపోకు బదిలీ చేసినట్లు కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు ఆయన త్వరలో రిలీవ్ కానున్నట్లు సమాచారం. ఆయన స్థానంలో జిల్లాలోని సూళ్లూరుపేట డీఎంగా పనిచేస్తున్న కేవీఎస్ ప్రతాప్‌ను నియమించారు.

జీడీఎస్ ఉద్యోగులపై కేంద్రం పక్షపాతం

■ వేతన కమిటీలతో కాలయాపన
■ ఎన్‌ఎఫ్‌పీఈయూ ఆలిండియా జనరల్ సెక్రటరీ పాండురంగారావు


జీడీఎస్ ఉద్యోగుల సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడవలూరు: పోస్టల్ శాఖలోని జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్) ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని నేషనల్ ఫెడరేషన్ పోస్టల్ ఎంప్లాయిూస్ యూనియన్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి పాండు రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. కొడవలూరులోని పోస్టాఫీసు ప్రాంగణంలో ఆ సంఘ పతాకాన్ని ఆది వారం ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలోని జీడీఎస్ ఉద్యోగులకు పోస్టల్ ఉద్యోగులతో సమానమైన వేతనం ఇవ్వాలని యూనియన్ ఎప్పటి నుంచో పోరాడుతోందన్నారు. ఇప్ప టి వరకు ఏడు వేతన కమిటీలు వేసినప్పటికీ పోస్టల్ ఉద్యోగులతో సమానమైన వేతనం ఇవ్వలేదన్నారు. పోస్టల్ ఉద్యోగులతో సమానమైన పని చేస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనం చెల్లిస్తూ జీడీఎస్ ఉద్యోగులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని చెప్పారు. జీడీఎస్ ఉద్యోగులు ఎన్ని సంవత్సరాల అనుభవ ఉన్నప్పటికీ రూ.10 వేల లోపు వేతనంతో కుటుంబాలు గడవక నానా తంటాలు పడుతున్నారని ఆవేదన చెందారు. ఏడో వేతన కమిటీ సిఫారసుల మేరకు జీడీఎస్ ఉద్యోగులకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామని చె ప్పారే తప్ప, కొత్తగా తీసుకునే ఉద్యోగులకే వర్తింప చేస్తామన్నారని తెలి పారు. దేశంలో 2.70 లక్షల మంది జీడీఎస్ ఉద్యోగులుండగా, వీరిపై ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందని చెప్పారు. పోస్టల్ శాఖలో 47 వేల ఉద్యోగాలు ఖాళీ ఉండగా, వీటిలో 26 ఉద్యోగాల భర్తీకే నోటిఫికేషన్ వేశారని తెలిపా రు. వీటికి పదో తరగతి ఉత్తీర్ణత అర్హతగా పేర్కొని, డిగ్రీ, పీజీ వారిని ఎంపిక చేశారని, వారికి ఐదు నెలలు గడుస్తున్నా పోస్టింగ్ ఇవ్వలేదన్నారు. కనీసం వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్న జీడీఎస్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు సంఘం పోరా డుతుందని హెచ్చరించారు. అనంతరం ఆ సంఘ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ఏవీ కృష్ణయ్య, సీహెచ్ వెంకయ్య, వి.సంపత్‌కుమార్, దూడల నరసయ్య, ఎన్.బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

అరటి.. జీవనోపాధి



అరటికాయలను పక్వానికి తీసుకు రావడానికి ఉపయోగించే యంత్రాలు





అరటికాయలు అమ్ముతున్న వ్యాపారులు (ఇన్‌సెట్‌లో) ఏసీకి సంబంధించిన గ్యాస్ డిస్పెన్సింగ్ యూనిట్

▶ పండ్ల అమ్మకాల ద్వారా 150 కుటుంబాలకు ఉపాధి

కలిగిరి: 'మొత్తం పది, ఇరవై.. మొత్తం ముప్పై.. అనే కేకలు వినిపించాయంటే నిద్రమత్తులో ఉన్న ఆర్టీసీ ప్రయాణికులు కలిగిరి వచ్చేసిందని గుర్తిస్తారు. బస్సులు, ఇతర వాహనాలు రాగానే ఆరటి కాయలు, ఇతర పండ్లు అమ్మే యువకులు ఆ వాహనాలను చుట్టుముడతారు. తక్కువ ధరకు నాణ్యమైన అరటి కాయలను కొనుగోలు చేసేందుకు ప్రయాణికులు కూడా ఆసక్తి చూపుతారు.

కలిగిరి కేరాఫ్ అరటికాయలు

అరటికాయల అమ్మకాలకు మొదటి నుంచి కలిగిరి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. గతంలో కాయలను కార్బైన్ రసాయనాలతో మాగవేసి అమ్మకాలు జరిపేవారు. అవి ఎక్కువ రోజులు నిల్వ ఉండేవి కావు. ఆరోగ్యానికి కూడా హానికరంగా మారేవి. ప్రస్తుతం ఏసీ రూమ్(కోల్డ్ స్టోరేజీ యూనిట్)లో కాయలను మగ్గిస్తున్నారు. ఏసీలో మగ్గించిన కాయలు రుచిగా ఉండటంతో పాటు వారం రోజుల వరకు తాజా ఉంటున్నాయి. వైఎస్సార్ జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు, పులివెందుల, మైదుకూరు నుంచి అరటి కాయలను కలిగిరికి వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. పచ్చ అరటి, అమృతపాణి, పసుపు అరటి రకాలను తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు. ఆరటి గెలలోని కాయలను సైజు బట్టి గ్రేడింగ్ చేసి బాక్స్‌ల్లో సర్దుతారు. ఏసీ గదిలో అరటి కాయల బాక్స్‌లను ఉంచి గ్యాస్ డిస్పెన్సింగ్ యూనిట్ నుంచి రిపనింగ్ సిస్టం ద్వారా కాయలను పక్వానికి తీసుకు వస్తారు. ఈ విధానంతో మగ్గబెట్టిన కాయలతో ఆరోగ్యానికి ఎటువంటి సమస్యలు ఉండవు. కలిగిరమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న అంగళ్లలో అరటికాయల అమ్మకాలు జరుపుతారు. కొండాపురం, జలదంకి, ఉదయగిరి, ఏఎస్‌పేటతో పాటు ప్రకాశం జిల్లా లింగసముద్రం నుంచి కూడా వ్యాపారులు కలిగిరికి వచ్చి అరటి కాయలను కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం కలిగిరిలో అరటి కాయలను సైజును బట్టి డజన్ రూ. 20 నుంచి రూ. 40 వంతున అమ్మకాలు జరుపుతారు. ప్రతేకంగా కవరుల్లో వేసి పలువురు యువకులకు కూలీతోపాటు కొంత కమిషన్ ఇచ్చి పండ్ల వ్యాపారులు అమ్మిస్తూంటారు. ఒక్కొక్క యువకుడికి రోజుకు రూ. 350 వరకు వస్తుంది. కోల్డ్ స్టోరేజ్ నిర్వహకులు ప్రత్యేక వాహనాల్లో గ్రామాల్లో కూడా అరటి కాయలను అమ్ముతున్నారు.

ఇతర పండ్ల విక్రయాలు

కలిగిరిలో అరటికాయలతోపాటు యాపిల్, మొక్కజొన్న కంకులు, సపోటా, బత్తాయి, కమల, దానిమ్మ, ద్రాక్ష, రేగి పండ్లను బండ్లపై పెట్టి తక్కువ ధరకు అమ్ముతుంటారు. అరటి కాయలు, ఇతర పండ్లు అమ్మే యువకులతో కలిగిరమ్మ దేవాలయం సెంటర్ ఎప్పుడు సందడిగా ఉంటుంది. జిల్లాలో అరటి కాయలతోపాటు ఇతర పండ్ల అమ్మకాల విషయంలో కలిగిరి ప్రత్యేక స్థానంలో నిలుస్తుంది.

150 కుటుంబాలకు జీవనాపాధి: కలిగిరిలో ఆరటికాయలు, ఇతర పండ్ల అమ్మకాలతో సుమారు 150 కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది. పలువురు యువకులకు సంవత్సరం పొడవునా పని దొరుకుతుంది.



బస్సుల వద్ద అరటికాయలు అమ్ముతున్న యువకులు

20 ఏళ్లుగా అరటికాయల వ్యాపారం



20 ఏళ్ల నుంచి కలిగిరిలో అరటికాయల వ్యాపారం నిర్వహిస్తున్నాం. శుభకార్యాలకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కూడా వచ్చి అరటి కాయలు కొనుగోలు చేస్తుంటారు. కోల్డ్‌స్టోరేజీలో అరటికాయలు మగ్గించడంతో నాణ్యం గా ఉండటం తో పాటు అనా రోగ్య సమస్యలు ఉండవు. అరటి కాయల అమ్మకంతో అదాయం బాగానే ఉంటుంది.
- పసుపులేటి మోహన్‌రాజ, కోల్డ్ స్టోరేజీ నిర్వహకుడు, కలిగిరి

ఉపాధికి భరోసా



పండ్ల అమ్మడంతో సంవత్సరం పొడవునా ఉపాధి లభిస్తుంది. సుమారు 100 కుటుంబాలు అరటికాయల అమ్మకాలను నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయి. కలిగి రికి వచ్చే ప్రయాణికులు ఎక్కువగా అరటి కాయలు కొంటుంటా రు. ఇతర పండ్లు అమ్మడంతో కూడా పలువురికి పని దొరుకుతుంది.
-సుబ్రహ్మణ్యం, పండ్లు అమ్మే యువకుడు, కలిగిరి

వరికి తెగుళ్ల పోటు

▶ అడ్రస్ లేని వ్యవసాయశాఖ అధికారులు



తెగుళ్ల నియంత్రణకు మందులు పిచికారీ చేస్తున్న రైతు

జలదంకి: మూలిగే నక్కపై తాటిపండు పడిందన్న చందాన రైతుల పరిస్థితి తయారైంది. ఒక పక్క సక్రమంగా సాగునీరు అందక మరో పక్క విజృంభిస్తున్న తెగుళ్లతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెగుళ్లు, పంటల్లో వచ్చే మార్పులతో రైతులు కుదేలవుతున్నారు. వ్యవసాయశాఖ నుంచి సూచనలు, సలహాలు అందించేవారు కరువవడం, వేలాది రూపాయలు వ్యయం చేసి పురుగు మందులు వాడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. మండలంలో రైతులు ఈ ఏడాది 40 వేల ఎకరాలకు పైగా వరిసాగు చేపట్టారు. వాతావరణంలో చలితీవ్రత పెరగడం, ఎండ గరిష్టంగా 30 డిగ్రీలు, కనిష్టంగా 19 డిగ్రీలు ఉండటం వంటి పరిస్థితులతో తెగుళ్లు విజృంభిస్తున్నాయి. ప్రస్తుతం వరి పంటకు ఆకుముడత, పాముపొడ, తెల్ల తెగులు వ్యాప్తి చెందడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట మొదళ్లు తెల్లగా పాలిపోవడం వల్ల పంట దిగుబడులు చాలా వరకు తగ్గే అవకాశం ఉండటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

పత్తాలేని వ్యవసాయ శాఖ

వాతావరణ పరిస్థితులతో పంటల్లో వచ్చే మార్పులను గమనించి రైతులకు అవసరమైన మందుల సిఫారసుల కోసం అధికారులు అందుబాటులో ఉండటం లేదు. రైతులకు మందుల వినియోగంపై అవగాహన లేకపోవడంతో నేరుగా దుకాణదారులను సంప్రదిస్తున్నారు. వారు ధర అధికంగా ఉన్న నాణ్యత లేని మందులు అంటగడుతుండటంతో తెగుళ్ల నియంత్రణ కాకపోవడం అటుంచితే రైతుల జేబులు గుల్లవుతున్నాయి. చంద్రన్న రైతు క్షేత్రప్రదర్శనలో భాగంగా వారంలో రెండు రోజులు వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సూచనలు చేయాల్సిన అవసరం ఉంది. అయితే మండల స్థాయి వ్యవసాయశాఖాధికారులు కనీసం ఆ రెండు రోజులు కూడా రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో ఉండి సలహాలు అందించి పంట దిగుబడులు పెరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

తెగుళ్లతో అల్లాడుతున్నాం



వరి పైరుకు తెల్లతెగులు సోకడంతో వివిధ రకాల మందులు వాడాను. అయినా తెగులు నియంత్రణ కాలేదు. సాగునీటి కోసం రాత్రిళ్లు పొలాల వద్ద, తెగుళ బెడద నియంత్రణకు పగలు పొలాల్లోనే గడపాల్సి వస్తుంది. ఇంతవరకు అధికారులు మాకు ఎటువంటి అవగాహన కల్పించడం లేదు.**- వంటేరు మాధవరెడ్డి, రైతు**

ఐక్యతతో హక్కులు సాధించుకుందాం

■ ముస్లిం మైనార్టీ నాయకుల శపథం

ఆత్మకూరు: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ముస్లింలు సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేయకపోవడమేనని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు అన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నెల్లూరు నగరమేయర్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. తొలుతగా ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం రాజమండ్రిలో మౌజన్ దారుణహత్యకు గురైన నేపథ్యంలో ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఏపీ మైనార్టీ అసోసియేషన్ రాష్ట్ర సహ కార్యదర్శి ఎస్కే రఫీక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో ముస్లిం ప్రాణాలు అర్పించారని, ఈ విషయాలు మైనార్టీలకు తెలియకపోవడం దారుణమన్నారు.ముస్లింలు అభివృద్ధి సాధించేందుకు అన్ని రంగాల్లో ముందుండేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని సూచించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ చొరవతో 4 శాతం రిజర్వేషన్ లభించిందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆ రిజర్వేషన్‌తో గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఎందరో ఇంజినీరింగ్, మెడిసన్ రంగాల్లో ఉత్తీర్ణులై స్థిరపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, వారు మైనార్టీల ఐక్యత కోసం తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాజకీయంగా అభివృద్ధి సాధించాలంటే మైనార్టీలు, వారి గ్రామాల్లో, పట్టణాల్లో నాయకత్వ పటిమ ఏర్పర్చుకోవాలన్నారు. అవకాశం ఉన్న చోట్ల తోటి వారిని కలుపుకుని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి సత్తా చాటాలన్నారు. అభివృద్ధి పనులు చేసి ప్రజల మనస్సుల్లో నిలిస్తే ఉన్నత పదవులు అవే వస్తాయన్నారు. నూర్‌బాషాలకు గతంలో ఉన్న కార్పొరేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో వారు ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో వారికి కావాల్సిన ఆర్థిక సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. తొలుత నెల్లూరుపాళెం సెంటర్ నుంచి సుల్తాన్ షాహిద్ దర్గా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా నుంచి ఆత్మీయ సమావేశ మందిరం వరకు పట్టణంలో ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ముస్లిం నాయకులు షేక్ సమీ, మైముద్దీన్, మాబు, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, మదీన్, సయ్యద్ జమీర్‌బాషా, సర్ధార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్

7న రెడ్డిజన సంక్షేమసంఘం విస్తృత సమావేశం



విలేకరులతో మాట్లాడుతున్న బయ్యపురెడ్డి కేశవులురెడ్డి

వింజమూరు: రెడ్డిజన సంక్షేమ సంఘం విస్తృత సమావేశం ఈ నెల 7న స్థానిక గోనుగుంట రామయ్య కల్యాణ మండపంలో జరుగుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు బయ్యపురెడ్డి కేశవులురెడ్డి అన్నారు. స్థానిక రెడ్డిజన సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల మాట్లాడుతూ కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల కార్యకర్తల రెడ్డిజన సంక్షేమ సంఘం విస్తృత సమావేశానికి రాష్ట్ర, జిల్లాస్థాయి నాఅయకులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో రెడ్డి కార్పొరేషన్, రెడ్డి కులంలోని పేదలకు విద్య, వైద్య, హాస్టల్స్, రెడ్డి కోచింగ్ సెంటర్లు, రెడ్డి రిజర్వేషన్లు, రాయితీపై వ్యవసాయ పనిముట్లు వంటి అంశాలపై చర్చిస్తామన్నారు. రెడ్డి సామాజిక వర్గీయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎం.మాల్యాద్రిరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.నారాయణరెడ్డి ఉన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి



నేడు ప్రముఖులకు సన్మానం

నెల్లూరు(బృందావనం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మూలపేట అన్నదేవుల గోవిందరెడ్డి సమాజంలో ప్రముఖ సామాజిక కార్యకర్త కమలమ్మ, విశ్రాంత హెచ్ఎం పాటూరు శ్రీనివాసులను సత్కరించనున్నట్లు ఆ సమాజం అధ్యక్షుడు కామిరెడ్డి గోపాలరెడ్డి ఆదివారం తెలిపారు.

పాశ్చాత్య సాంస్కృతి వద్దు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు

నెల్లూరు(బృందావనం): పాశ్చత్య సంస్కృతిలో భాగమైన ఆంగ్ల సంవత్సరాది వేడుకలను జరుపుకోవద్దని పిలుపునిసూ హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నగరంలో ఆదివారం రాత్రి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూపరిషత్ రాష్ట్ర కార్యదర్శి మెంటా రామమోహన్ రావు మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు బానిసత్వానికి, పాశ్చాత్య సంస్కృతికి నిదర్శనమన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండగను నూతన సంవత్సరంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు మదన్,శశికుమార్, వెంకటేష్, మోహన్, చింతాల కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.









నేడు చిల్డ్రన్స్‌పార్క్‌లో కొత్త సంవత్సర సంబరాలు

నెల్లూరు(బృందావనం): నగర పాలక సంస్థ, మురళీ ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో చిల్డ్రన్స్‌పార్క్‌లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ శింగంశెట్టి మురళీమోహన్‌రావు తెలిపారు. చిల్డ్రన్స్‌పార్క్‌లో ఆదివారం వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వేడుకలకు ఎటువంటి రుసుం లేదని, అందరికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రమణయ్య, పీ శివప్రసాద్‌నాయుడు, బీ బలరామిరెడ్డి, పీ రఘురామయ్య, పెంచలనాయుడు, రాజారవీంద్ర, బాబు, టీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.







చిన్నారులు.. దేవతలు





నెల్లూరు(బృందావనం): సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో బాలబాలికలకు దేవత వస్త్రధారణ పోటీలను నిర్వహించామని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఆనం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ధనుర్మాస ప్రాతఃకాల దీపారాధన విశిష్ట మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో 15 ఏళ్లలోపు బాలలకు ఆండాళ్, శ్రీకృష్ణ, రుక్మిణీ, సత్యభామ వస్త్రధారణ పోటీలు, తిరుప్పావై పాశుర పోటీలను నిర్వహించారు. విజేతలను భోగి కల్యాణం నాడు ప్రత్యేకంగా సత్కరించనున్నామని చెప్పారు. ధర్మకర్తల మండలి సభ్యులు తుమ్మల సుబ్బారెడ్డి, మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, ఆలయ మేనేజర్ విరుపావఝుల గిరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాపులకు బీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలి



నర్తకీ సెంటర్‌లో బీసీ ఎంప్లాయిస్ జేఏసీ ఆందోళన

నెల్లూరు రూరల్: సమాజంలో ఉన్నత హోదా కలిగి, ఆధిపత్య కులమైన కాపులకు బీసీ హోదా కల్పించడం సరికాదని, వెంటనే రద్దు చేయాలని బీసీ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా కన్వీనర్ నరసయ్య డిమాండ్ చేశారు. కాపులకు రిజర్వేషన్ కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని నర్తకీ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల క్రితమే కాపులను అభివృద్ధి చెందిన కులంగా గుర్తించి రిజర్వేషన్ జాబితా నుంచి తొలగించినా, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం అధికార టీడీపీ రిజర్వేషన్లను కల్పిస్తోందని విమర్శించారు. కాపు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో బీసీ ఉద్యోగులు, బీసీ సంఘాల నేతలు, బీసీ కులాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు వరికుంట్ల హజరత్తయ్య, మునగాల రంగారావు, రాజారావు, బుజ్జయ్య, తాళ్లూరి రమణకుమార్, నరసింహమూర్తి, దయాకర్, ఖాదర్‌బాషా, జగదీష్, అమరేంద్ర, అన్నం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుడి సేవలో పరకాల మహాదేశికులు

నెల్లూరు(బృందావనం): మైసూరులోని పరకాల మఠం 36వ పీఠాధిపతి శ్రీలక్ష్మీ హయగ్రీవ దివ్యపాదుకా సేవక శ్రీమద్ అభినవ వాగీశ బ్రహ్మతంత్ర స్వతంత్ర పరకాల మహాదేశికుల వారు తల్పగిరి రంగనాథస్వామిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు, నిశింద సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. భక్తులకు మంగళశాసనాలను అందించారు. తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాలు నయనానందకరంగా ఉన్నాయన్నారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

- రంగనాయకులపేట గోపురంవీధిలోని వేదాంతదేశికర్ దేవస్థానంలో హయగ్రీవ స్వామివారి ఆరాధన, తీర్థగోష్టిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థాన ట్రస్టీలు పర్యవేక్షించారు.

గిరిజనులకు దోమ తెరల పంపిణీ



నెల్లూరు(బృందావనం): నగరంలోని మైపాడు గేట్ సుభాన్‌నగర్ గిరిజన కాలనీవాసులకు ప్రతిభ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం దోమతెరలను పంపిణీ చేశారు. మైపాడుగేట్ సమీపంలోని రామాంజనేయులు రైస్‌మిల్లు ఆవరణలో జరిగిన కార్యక్రమానికి వీపీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. 400 మంది గిరిజనులకు రూ.1.4 లక్షలతో దోమతెరలు పంపిణీ చేస్తున్న క్లబ్ వ్యవస్థాపకులు సుంకు రామమోహన్, సుంకు జయప్రకాష్‌ను అభినందించారు. గాదంశెట్టి సుధాకర్, కార్పొరేటర్ పొత్తూరు శైలజ, లయన్స్‌క్లబ్ ప్రతిభ అధ్యక్షుడు వరదా శ్రీధర్, రాజా చిన్నమస్తానయ్య , గుర్రం సుధాకర్, ఎమ్మార్‌హెచ్ రామాంజనేయులు, రైస్‌మిల్లుల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల అందజేత



నెల్లూరు(బృందావనం): పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. నగరంలోని జెండా వీధిలో గల పీఎన్‌ఎం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. ఉన్నత విద్యను అభ్యసించే 25 మంది విద్యార్థులకు రూ.1.3 లక్షల నగదును ఉపకార వేతనంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ముఫ్తీ సుభహాన్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ కాషిఫ్, లతీఫ్‌కుట్టి, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ అధ్యక్షుడు మొహమ్మద్ ఘనీ, 43వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్‌ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ వేడుకలు

నెల్లూరు(వీఆర్సీ సెంటర్): కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ వేడుకలను ఇందిరాభవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు భవానీ నాగేంద్రప్రసాద్ సేవాదళ్‌ను స్థాపించిన డాక్టర్ నారాయణ్ సుబ్బారావు హార్థికర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1920లో హార్థికర్ హిందుస్థాన్ కాంగ్రెస్ అనే సంస్థను స్థాపించారని, అనంతరం 1923లో హెడ్గేవార్ విభేదించి ఆరెస్సెస్‌ను నెలకొల్పారని చెప్పారు. దీంతో హార్థికర్ కాంగ్రెస్ సేవాదళ్‌గా పేరు మార్చి నెహ్రూ అధ్యక్షతన కొనసాగారన్నారు. నగరాధ్యక్షుడు ఉడతా వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి కనకట్ల రఘురామ్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలసుధాకర్, సెక్రటరీ నారాయణ, అల్లాఉద్దీన్, డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనూరాధరెడ్డి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



హార్థికర్ చిత్రపటానికి కాంగ్రెస్ నేతల నివాళులు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు(టౌన్):

దర్గామిట్టలోని కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, ఉపాధ్యాయుల కరదీపికను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. డీఎస్పీ మురళీకృష్ణ, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ మువ్వా రామలింగం, వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వసంతలక్ష్మి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరాజు, రాష్ట్ర అసోసియేట్ సభ్యుడు నాగేంద్రకుమార్, నాయకుడు రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి తిరుమలయ్య, ప్రజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

నెల్లూరు రూరల్: మాగుంట లేఅవుట్లోని తన క్యాంప్ ఆఫీస్‌లో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగోను మంత్రి నారాయణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. క్రైస్తవుల సంక్షేమం కోసం టీడీపీ కట్టుబడి ఉందని, పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం హనోక్, ఏఐసీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కలివెల ఎలీషాకుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కర్రా వెంకటనాథ్, తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ క్యాలెండర్ విడుదల

నెల్లూరు(బృందావనం): స్టోన్‌హౌస్‌పేట శ్రీపాండురంగ అన్నదాన సమాజంలో ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షుడు నూకల శేషయ్యగుప్తా అధ్యక్షతన ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడారు. జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, ఎన్నారైలు డాక్టర్ సురేష్, డాక్టర్ జ్యోతి, ఈఎన్టీ స్పెషలిస్ట్ శ్రీనివాసులు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీధర్‌రావు, కోశాధికారి అచ్యుత సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న జయంతి వెంకటేశ్వర్లు

వినూత్నంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెల్లూరుకు చెందిన సూక్ష్మ చిత్రకారుడు కాళహస్తి వెంకటశేషగిరిరావు నూతన ఆంగ్ల సంవత్సరం 2018కు కళాత్మకంగా స్వాగతం పలికారు. చాక్‌పీస్ ముక్కపై కలర్‌పెయింటింగ్‌తో 'హ్యాపీ న్యూ ఇయర్ 2018'ను గులాబీ పుష్పంతో చిత్రీకరించారు. చిత్రీకరణకు తనకు రెండు గంటల సమయం పట్టిందన్నారు.

– నెల్లూరు(బృందావనం)



టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



నెల్లూరు(దర్గామిట్ట): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మేయర్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మొట్టమొదటి రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియన్‌షిప్ మురళీమోహన్ మెమోరియల్ పోటీలను ఆదివారం ఉదయం ప్రారంభించారు. తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపి బెలూన్లను ఎగురవేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్పొరేటర్లు రాజానాయుడు, మన్నెం పెంచలయ్య, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, పీడీ దేవిక, పీటీ రేణుక, సురేంద్ర, అజయ్, ఏపీటీసీఏ సెక్రటరీ రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన శాంతిభద్రతలను అందిద్దాం



మాట్లాడుతున్న డీఎస్పీ మురళీకృష్ణ

నెల్లూరు(క్రైమ్): నూతన సంవత్సరంలో నగర ప్రజలకు మరింత మెరుగైన శాంతిభద్రతలను అందించేందుకు కలిసికట్టుగా కృషిచేద్దామని నగర డీఎస్పీ మురళీకృష్ణ సూచించారు. తన కార్యాలయంలో నగర పోలీస్ అధికారులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకల్లో నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. అసాంఘిక శక్తులు, అసాంఘిక కార్యక్రమాలను నిరోధించాలని, నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో పికెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ఎవరైనా శ్రుతిమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అనంతరం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. మూడో, నాలుగో, ఐదో, ఆరోనగర ఇన్‌స్పెక్టర్లు పాపారావు, సుధాకర్ రెడ్డి, మంగారావు, సంగమేశ్వరరావు, ఒకటో నగర ఎస్సై కరిముల్లా, రెండో నగర ఏఎస్సై రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న బీద రవిచంద్ర

నెల్లూరు (టౌన్): రైతు పక్షపాతిగా టీడీపీ పనిచేస్తోందని ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవిచంద్ర మాట్లాడారు. రైతులకు విలువైన సూచనలు, సలహాలిచ్చేందుకు 6300 మందిని ఎంపీఈఓలుగా నియమించారన్నారు. కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అన్ని మండల కేంద్రాల్లో రైతు కమిటీ మీటింగ్‌లను నిర్వహించాలని సూచించారు. మినప పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి చిరమన శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు రావెళ్ల కమలాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరాజు, కోశాధికారి రావూరు రాధాకృష్ణమనాయుడు, నాయకులు సిద్ధులునాయుడు, శంకరయ్య, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ సర్వేక్షణ్’.. పర్యవేక్షణ నిల్

- ర్యాంకుల ఆధారంగా నిధుల కేటాయింపు
- ప్రజలకు అవగాహన కల్పనలో కార్పొరేషన్ విఫలం
- గోడలపై రంగులు, ఫ్లెక్సీలకే పరిమితం

నెల్లూరు సిటీ: స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛసర్వేక్షణ్‌పై పర్యవేక్షణ కొరవడుతోంది. దేశవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాల్టీలను స్వచ్ఛ పట్టణాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్రం దీన్ని 2015లో ప్రారంభించింది. స్వచ్ఛతపై సర్వే చేసి ర్యాంకులిస్తూ వాటి ఆధారంగా నిధులను కేటాయిస్తుంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 4041 కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు స్వచ్ఛ సర్వేక్షణ్ కింద ర్యాంకులను దక్కించుకునేందుకు పోటీపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 110 పట్టణాలు ఉండగా, జిల్లాలోని నెల్లూరు కార్పొరేషన్, కావలి, గూడూరు, ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట పట్టణాలు పాల్గొంటున్నాయి.

జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

ప్రజలకు స్వచ్ఛ నగరాలు, పట్టణాలను అందించడం, వారికి సమగ్ర మౌలిక సదుపాయాలను కల్పించడమే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తొలివిడతలో దేశంలోని 73 నగరాలను ఎంపిక చేసి వాటి మధ్య పోటీ నిర్వహించారు. 2016లో దేశవ్యాప్తంగా 474 నగరాలు, లక్ష జనాభా దాటిన పట్టణాలను సర్వేక్షణ్ కోసం ఎంపిక చేశారు. ఈ క్రమంలో నెల్లూరుకు 165వ ర్యాంక్ వచ్చింది. 2017లో 4041 నగరాలు, అన్ని మున్సిపాల్టీలు పోటీలో ఉన్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రమాణాలు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఓ బృందం జనవరి 4 నుంచి మార్చి 10 మధ్య రెండు రోజుల పాటు జిల్లాలో ఉండి ప్రజల నుంచి నేరుగా సర్వే చేయనున్నారు.

అవగాహన సదస్సులతోనే సరి

పట్టణాల్లో ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాలతో సదస్సులను నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వామ్యం చేయల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అదే విధంగా పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్వహణ, పారిశుధ్యం, పార్కులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతా ఉంది. అయితే నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో ప్రజల్లో మమేకమైన దాఖలాల్లేవు. తూతూమంత్రంగా సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించి చేతులు దులుపుకొంటున్నారు.

కమిషనర్ బదిలీతో ర్యాంకింగ్ ప్రశ్నార్థకం

గత కమిషనర్ ఢిల్లీరావు తన వంతు బాధ్యతగా నగరాభివృద్ధికి కృషి చేశారు. ఈ క్రమంలో పారిశుధ్య పనుల వేగవంతం, నగర సుందరీకరణ కార్యక్రమాలను చేపట్టారు. అధికార పార్టీ నేతలు తమ వ్యక్తిగత లాభం కోసం ఢిల్లీరావును బదిలీ చేయించారు. దీంతో ఇప్పుడు నగరంలో అభివృద్ధి పనులు కుంటుపడే అవకాశం ఉంది. కొత్త కమిషనర్ నగరంపై పట్టు సాధించేందుకు సమయం పడితే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో చివరికి దిగజారే అవకాశం ఉందని కార్పొరేషన్ వర్గాలు పేర్కొంటున్నాయి.



డివైడర్ మధ్య స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రకటన బోర్డులు

స్వచ్ఛతకు నీళ్లొదిలారు

కార్పొరేషన్ పరిధిలో అధ్వాన రోడ్లు, రోడ్లపై చెత్తా చెదారాలు, కలుషిత నీరు ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. జిల్లాలోని కార్పొరేషన్‌తో పాటు పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో బహిరంగ మల మూత్ర విసర్జన చేస్తున్నారు. కిలోమీటర్‌కు ఒక టాయ్‌లెట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. కార్పొరేషన్ పరిధిలో అక్కడక్కడా మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతో ప్రజలు రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేయాల్సి వస్తోంది. పార్కులను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ, మేయర్ అజీజ్ అనేక సార్లు ప్రకటించినా ఆ ఊసే లేదు.

ర్యాంకింగ్ ఇలా..

స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో వివిధ అంశాలతో సాధించే మార్కుల ఆధారంగా ర్యాంకులను నిర్ణయిస్తారు. సర్వే లెవల్ ప్రోగ్రామ్, డైరెక్ట్ అబ్జర్వేషన్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ అనే మూడు విభాగాలుగా విభజించారు. మొత్తం 4000 మార్కులు ఉంటాయి. పారిశుధ్యంపై స్థానిక సంస్థలు చేపట్టిన పనులు, అందించే వివరాలను బట్టి 35 శాతం(1400 మార్కులు), సర్వే బృంద ప్రత్యక్ష పరిశీలన ఆధారంగా 30 శాతం(1200 మార్కులు), ప్రజల అభిప్రాయాలకు 35 శాతం (1400 మార్కులు) ఉంటాయి.

‘అనుమతులున్నా పోర్టును అడ్డుకుంటున్నారు’

నెల్లూరు(బారకాసు): దుగ్గరాజపట్నం పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నా కొందరు నేతలు అడ్డుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులను తన చెప్పుచేతల్లో ఉంచుకొని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే కేవలం పోర్టు సహకారంతో పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం జరగబోతోందన్నారు. పోర్టు చీకటి సామ్రాజ్యాన్ని స్థాపించి అక్రమ వ్యాపారాలు చేస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం కన్నెత్తి చూడటంలేదని విమర్శించారు. ఎర్రచందనం, ఇసుక స్మగ్లింగ్, గుట్కా వ్యాపారం, క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న, అధికారులపై చేయి చేసుకున్న, సమావేశాల్లో మైకులను విరగ్గొట్టిన అధికార పార్టీ నేతలపై అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారో తెలపాలని ప్రశ్నించారు. అసలైన వ్యక్తులను వదిలేసి ఎలాంటి తప్పులు చేయని తమ పార్టీ కార్యకర్తలపై కేసులు పెడతారానని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు డివిజన్ రైతులు కరువుతో అల్లాడుతున్నా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదని, ఈ విషయాన్ని వదిలేసి ఫ్లెమింగో ఫెస్టివల్ అంటూ రూ.కోట్లు ఖర్చు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, నాయకులు కరణం భాస్కర్, మొద్దు శీను, సునీల్‌కుమార్‌రెడ్డి, ముడియాల శ్రీనివాసులురెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

గృహాల కూల్చివేత దారుణం

జాతీయ రహదారి విస్తరణ కోసం సాలుచింతల ప్రాంతంలో గృహాలను కూల్చేయడం దారుణమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. బాధితులతో కలిసి మంత్రి నారాయణను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా 200 గృహాలను కూల్చేయడంతో కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50 ఏళ్లకు పైగా ఉన్న వీరికి ప్రభుత్వం పట్టాలిచ్చిందని, అయితే నష్టపరిహారం అందించకుండా..ప్రత్యామ్నాయం చూపకుండా బలప్రయోగం చేయడం బాధ కలిగించిందన్నారు. కాగా సానుకూలంగా స్పందించిన మంత్రి వారిని అదుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న కలెక్టర్ ముత్యాలరాజుకు సత్వర చర్యలు తీసుకోవాలిందిగా సూచించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, పార్టీ నేతలు మారుతిరెడ్డి, మొద్దు భాస్కర్, సాయి శ్రీనివాసులు, శ్యామ్‌బాబు, రాజేష్, కరణం భాస్కర్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

పొర్లుకట్ట బాధితులకు ఇళ్ల స్థలాలివ్వాలి



మృతులకు సంతాపం తెలుపుతున్న నేతలు

నెల్లూరు రూరల్: పొర్లుకట్ట బాధితులకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలివ్వాలని ఏపీ యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర చైర్మన్ నిమ్మల దశరథరామయ్య, జిల్లా అధ్యక్షుడు పెంచలయ్య డిమాండ్ చేశారు. పొర్లుకట్ట బాణసంచా పేలుడు ఘటనలో మృతి చెందిన వారికి మొదటి వర్ధంతి సభను స్థానిక వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాది గడిచినా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రాలను తరలించాలని డిమాండ్ చేశారు. యానాదుల సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తలపల చంద్రమౌళి, చేవూరు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, కమలాకర్, నారాయణ, పద్మ, ప్రమీల, శ్రీనివాసులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.

2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.

3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.

4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.

5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.

2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను.
అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.

3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.

4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.

5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.

6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.

2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.

3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవురు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – ulలనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – ulలనల సంధి
14. సమయాన = సమయము + న – ulలనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
   పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
   మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
   కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
   ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.

2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.

3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.

2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.

3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.

4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.

5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ





ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
   ఎ) Integrated Watershed Management Programme
   బి) Internal Water Management Programme
   సి) Integrated Water Maintenance Project
   డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
   ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
   సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   ఎ) భూకంప నాభి
   బి) భూకంప అధికేంద్రం
   సి) భూకంప ద్రోణి
   డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
   ఎ) ప్రాథమిక తరంగాలు
   బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
   డి) చర్యాశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
   ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
   డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
   ఎ) హిమ సంపాతాలు
   బి) భూపాతాలు
   సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
   డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) అలూషియన్ ద్వీపాలు
   బి) కాకసమ్ పర్వతాలు
   సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
   ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
   బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
   సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
   డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
   ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
   సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
   సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
   ఎ) 800 కి.మీ./గం.
   బి) 500 కి.మీ./గం.
   సి) 1000 కి.మీ./గం.
   డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) ఇవా (హవాయి)
   బి) హోనోలులు (హవాయి)
   సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
   ఎ) 2005 బి) 2006
   సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
   ఎ) సహాయక చర్యలు చేపట్టడం
   బి) నియంత్రణ
   సి) పునరావాసం కల్పించడం
   డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
   ఎ) కేంద్ర హోం మంత్రి
   బి) కేంద్ర రక్షణ మంత్రి
   సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
   డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) ప్రమాదకరమైన పక్షి
   బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
   డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
   ఎ) 100 బి) 1000
   సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
   ఎ) కత్రినా బి) టిప్
   సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
   ఎ) భూకంపం బి) సునామీ
   సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
   సి) భయంకరమైన ఉరుము
   డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
   ఎ) 100 పైన బి) 200 పైన
   సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
   ఎ) సునామీ బి) భూపాతం
   సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
   ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
   సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూసహజ ప్రకంపనలు
   బి) అటవీ నిర్మూలన
   సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
   ఎ) 2000-2010 బి) 1990-2000
   సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
   ఎ) ఎట్నా బి) క్రాకటోవా
   సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
   ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
   సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యదరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
   ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
   సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) ఢాకా బి) కొలంబో
   సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
   ఎ) యూఎన్‌వో
   బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
   సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
   డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
   ఎ) ఉపశమన చర్యలు
   బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
   డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		


గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి







పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



క్రికెట్ పోటీలకు వీఎస్‌యూ జట్టు ఎంపిక

నెల్లూరు(దర్గామిట్ట): విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వ విద్యాలయంలో ఈ నెల 3 నుంచి జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల దక్షిణ మండల క్రికెట్ పోటీలకు విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ జట్టును ఆదివారం ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ స్పోర్ట్స్ కార్యదర్శి ఎం చంద్రశేఖర్, శిక్షణ శిబిరం ఇన్‌చార్జి ఎం రవీంద్రబాబు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి డీ శ్రీనివాసులురెడ్డి, వర్సిటీ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ప్రభాకర్ పాల్గొన్నారు.



జట్టు సభ్యులు వీరే..

టీవీఎస్ స్వరూప్(కెప్టన్), వంశీ(జగన్స్ కళాశాల), పీ శశిదినేష్(వెంకటగిరి), బీ వెంకటేశ్వర్లు, అల్లాభక్షు (శ్రీకృష్ణచైతన్య కళాశాల), కే.చరణకుమార్, హరికృష్ణ(వీఆర్ కళాశాల), ఎం శివాజీ (రావూస్ కళాశాల), టీ మహేష్, ఎన్ అభినయ్‌కుమార్, కే వేణుగోపాల్ (కావలి), ఎన్ హనుమంతరావు (రావూస్ కళాశాల), వీ శ్రీనాథ్ (సంజీవన్ కళాశాల), కే కార్తీక్ (వివేకానంద కళాశాల), కే నరేష్(వీఎస్‌యూ కళాశాల), టీ రాహుల్ (వెంకటేశ్వర కళాశాల).

జిల్లా బాలుర ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లా ఫుట్‌బాల్ సీనియర్ బాలుర జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బీ చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు కృష్ణా జిల్లా మైలవరంలో జరగనున్న ఏపీ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు.

జట్టు సభ్యులు వీరే.....

సీనియర్ ఫుట్‌బాల్ జట్టులో జీ సూర్యతేజ, కే విజయకుమార్, ఎస్‌కే యస్దాని, ఎస్‌కే బాబుషరీఫ్, పీ శ్యామ్, డీ శివసాయిచరణ్, గణేష్, ఆర్ సుమన్, కే సుధాకర్, కే అరుణ్‌కుమార్, ఎం వెంకటేష్, వై లోక్‌సాగర్, డీ సురేష్, ఓ పవన్ కుమార్, కే దినేష్‌కుమార్, ఎం ప్రీతీష్, కే శశికుమార్, డీ వినోద్‌కుమార్, ఎస్ గుహన్‌నాథ్, ఎస్‌కే ఆరీఫ్ ఉన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి.. చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..




అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె